## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310
Postal Concession: R&D 789/HSE/12–14 Dt.19-12-2011



# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 08 హైదరాబాద్ 2012 జనవరి పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ. 100/-**



# యాప్రాల్‌లో ఏకాహం

## 12-2-2012 ఆదివారం ఉ.5 నుండి సా.5 దాకా.

ఫిబ్రవరి 12, ఆదివారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ సికిద్రాబాద్‌లోని ప్లాట్ నెం.32, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, సికింద్రాబాద్ -500 087, (ఫోన్- 99595-53218) అవతారుని ఏకాహం ఏర్పాటు చేయడమైంది. దయచేసి బాబా ప్రేమికులందరూ వీలుచూసుకుని ఈ ఏకనామంలో పాల్గొనవల్సిందిగా శ్రీ మల్లాది కృష్ణానంద్ కోరుతున్నారు.

**యాప్రాల్ చేరుటకు పాస్‌పోర్టు ఆఫీసు, సికింద్రాబాద్ నుండి బస్సు నంబరు 24, 24బి (యాప్రాల్‌లోని వాటర్ ట్యాంక్ స్టేజి, ఆంధ్రా బ్యాంక్ ఎదుట) ప్రతి ఐదు నిముషాలకు బస్సు సౌకర్యం వుంది. కాగా సొంత వాహనాలలో వచ్చువారు తిరుమలగిరి జంక్షన్ నుంచి యాప్రాల్ వాటర్ ట్యాంక్ స్టేజి, ఆంధ్రా బ్యాంక్ దగ్గర నుండి అర్ధ కిలోమీటరు దూరంలో గోదావరి గార్డెన్సు, ప్లాట్ నంబరు 32 కలదు. ఏకనామంలో కొన్ని క్షణాలైనా పాల్గొనాలనుకోవడం అవతారుడు కల్పించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని, వీలుచూసుకుని బాబా ప్రేమికులందరూ హాజరుకావల్సిందిగా శ్రీ మల్లాది కోరుతున్నారు.**

## అమరతిథిలో బాబా ప్రసాదం

అవతారుని అమరతిథికి మెహెరాబాద్‌కు విచ్చేసే బాబా ప్రేమికులు సుమారు వెయ్యిమందికి పైగా, 2012 జనవరి 31 మధ్యాహ్నం అలాగే రాత్రిపూట గత ఏడాది మాదిరిగానే బాబా ప్రసాదంగా భోజనం ఏర్పాట్లు బాబా ప్రేమికులు శ్రీ భిలాస్‌పూర్ రామారావు గారి ఇంటి సమీపంలో, (ఆంధ్రా రెస్టు హౌసుకు ఎదురుగా గల మెహెర్ హౌసింగ్ కాలనీ) చేశామని వారి కుటుంబీకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 14 వేల మందికి బాబా ప్రసాదం..

తెట్టెకుంట బాబా సెంటర్ ప్రేమికులు శ్రీ దుగ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో అమరతిథి రోజున 14 వేల మందికి ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనం ఉచితంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్రా రెస్ట్ హౌస్ సమీపంలోని న్యూ సైట్‌లోఈ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు

# హెల్ప్‌లైన్‌లో మార్పు గమనించండి.

**మెహెర్‌బాబా పత్రిక బట్వాడా గురించి ఇకపై శ్రీ వి.ఆర్.కె. శాస్త్రి, హైదరాబాద్ మొబైల్ నంబరు 98492 242284 సంప్రదించగలరు.**





## బాబా సందేశం

**భగవత్తత్త్వము అనుభవైక వేద్యమైనది.**
**అది వాదోప వాదాలకతీతమైనది.**

God cannot be explained and discussed.
God can only be lived.

-మెహెర్‌బాబా

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

*వ్యవస్థాపకులు:*
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. అమరతిథి 6-11
3. కృష్ణనాయర్ 12-15
4. మా మాటలు 16-19
6. లార్డ్ మెహెర్ 20-26
7. డా|| సి.ఇ.లక్ష్మినారాయణ 27-29
8. జమా - ఖర్చులు 30-32
9. తొలిసారిగా మానవజన్మ 33
10. నివాళి 34-35
10. బాటసారులు 36-37
11. జీవిత సభ్యులు 38

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# మెహెర్‌స్థాన్, కొవ్వూరు

బాబావారి 43వ అమరతిథికి మెహెరాబాద్ వెళ్ళలేని బాబా ప్రేమికులు నిరుత్సాహం పడకుండా కొవ్వూరు మెహెర్‌స్థాన్‌లో మెహెర్‌స్థాన్ ధర్మశాల సొసైటీవారు ఏర్పాటుచేసే కార్యక్రమంలో 31.01.2012 మంగళవారం, ఉదయం 9 గం.ల నుండి పాల్గొనవలసినదిగా కార్యదర్శి శ్రీ వై.యస్.రావుగారు తెలియజేసారు.

వసతి / భోజన సదుపాయాలు 30.01.2012 సోమవారం రాత్రి నుండి 31.01.2012 మంగళవారం మధ్యాహ్నం 2 గం.ల వరకూ మెహెర్‌స్థాన్ ధర్శనశాలలో ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. కాగా, మిగిలిన సమయములలో మెహెర్‌స్థాన్ ధర్శనశాలలో వసతి కొరకు కార్యదర్శి శ్రీ వై.యస్.రావు ఫోన్ ద్వారా 9848111671 / 09011751910 సంప్రదించగలరు.

# క్రొత్త పుస్తకం

మెహెర్‌బాబా మాస పత్రిక తరఫున **'మెహెర్‌బాబాతో కేశవ నారాయణ్ నిగం'** అనే పుస్తకాన్ని త్వరలో ప్రచురించి బాబా ప్రేమిక పాఠకులందరికీ అవతారుని 43వ అమరతిథి నాటికి అందజేయ్యాలని చిన్న ప్రయత్నం చేస్తున్నాం. కేశవ్ నారాయణ్ నిగం - హమీర్‌పూర్ జిల్లావాసి. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు **My Life Story with Avatar Meher Baba** అనే గ్రంధాన్ని ఇంగ్లీషులో స్వీయ రచన చేశారు. ఆ దరిమిలా ఈ గ్రంథం హిందీలో కూడా అనువదించి ప్రచురించడమైంది. కాగా మెహెర్‌బాబా మాస పత్రికలో 2010 ఆగస్టు నుండి 2011 మార్చి దాకా, 8 నెలలు ఈ గ్రంథంలోని అనేక ముఖ్యాంశాలను సంక్షిప్తంగా తెలుగులో అనువదించి ప్రచురించాం.

కేశవ్‌జీకి సంబంధించిన ఈ గ్రంథం ఇంగ్లీషు - హిందీ భాషల్లో రెండు దశాబ్దాల క్రితమే ప్రచురితమవగా, ఇంతకాలానికి ఆ మహనీయుని గురించి తెలుగులో గ్రంధస్తం చేసి ప్రచురించి అందరికీ అందుబాటులో వుంచే అవకాశం కలిగింది.

దయచేసి పరిశీలించండి. స్పందించండి!! (ఎస్.ఎమ్.ఎస్: 99595 53218).

# పత్రిక నిలుపుదల

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక సభ్యత్వం గత ఏడాది నుంచి చెల్లించని వారి సంఖ్య సుమారు 200 మందికి పైగా వుంది. దయచేసి వీలుచూసుకుని త్వరలో తమ వార్షిక సభ్యత్వం చెల్లించి పత్రికా యాజమాన్యంతో సహకరించవల్సిందిగా మనవి.

కాగా 2012 ఫిబ్రవరి సంచిక నుండి సభ్యత్వం చెల్లించని వారందరికీ పత్రిక నిలిపివేయవలెనని నిర్ణయించడమైనదిగా గమనించగలరు.





సంపాదకీయం

# బాబా బాడ్జి

బాబా భక్తులు చాలామంది మెహెర్‌బాబా బాడ్జీలను తమ బుషర్టుకు అందంగా అలంకరించుకుంటారు. ఐతే వయస్సులో వున్న కుర్రకారు యువత ఈ విషయంలో ఎబ్బెట్టుగా, నామోషీ ఫీలవుతారేమో కానీ, పదుల వయస్సు దాటిన ప్రతివారూ బాబావారి బాడ్జీనొకదాన్ని తమ చొక్కా బొత్తాలకు దగ్గరగా బాబా బాడ్జీని అలంకరించుకోవడం ఒక ఆనవాయితీగా, అలవాటుగా, ఒక రివాజుగా భావించడం మనలో చాలమందిమి గమనించేవుంటాం.

అలా బాబావారి బాడ్జీని ఛాతీపై చూసిన ఎదుటివారు ఆ బొమ్మ బాగుంది. ఆయన ఎవరు? ఫలానా కదూ అని ప్రశ్న- జవాబూ తడుముకోకుండా బిరబిరా చెప్పేవారు తారసపడటం తథ్యం. ఈ ప్రశ్న పరంపరలకు జవాబు ఇవ్వడం ద్వారా బాబా నామవ్యాప్తి సుళువుగా జరుగుతుందని సూచిస్తూ, బాబా ప్రేమికులందరూ తప్పక బాబా బాడ్జీలు ధరించండనిబాబా మండలి సభ్యులు తరచు సూచించేవారు. అయితే ఎవరి ఇష్టాలు వారివి కదా..రకరకాల అందమైన బాడ్జీలు అమరతిథి వేడుకలో ఏర్పాటుచేసే ఎగ్జిబిషన్ స్టాలులో దండిగా దొరుకుతాయి. ఇష్టమున్నవారికి ఇదొక చక్కని అవకాశం.

**ఆపదలో ఆదుకున్న అవతారుడు-**

ఇదొక యదార్ధ వాస్తవ సంఘటన. అమెరికాలో జరిగింది. ఆ దేశంలోని బాబా ప్రేమికుడొకరు ఒంటరిగా తన షాపులో వున్నాడు. అర్ధరాత్రి సమయంలో ఒక ఆగంతకుడు చేతిలో పిస్తోలుతో షాపులోకి ప్రవేశించి, ఉన్న డబ్బంతా బైటపెట్టమని బెదిరించాడు. జవాబిచ్చేలోగా రివాల్వర్‌ని ఆ బాబా ప్రేమికుని ఛాతీపై గురిపెట్టి అదిలించాడు. అలా చేయడంతో ఏదో మెటల్ మాదిరిగా గట్టిగా తగలడంతో ఏమైనా బ్రెస్ట్ మెటల్ వాడుతున్నావా అని ప్రశ్నించాడు. అదేమీలేదు, అది మెహెర్‌బాబా బాడ్జి అని, తాను బాబా భక్తుడినని చెప్పాడు. ఎవరీ మెహెర్‌బాబా? ఎక్కడ వుంటాడు? అని ఆ దొంగ గారు ప్రశ్నల వర్షం కురిపించేశాడు. ఆ ప్రశ్నలన్నింటికీ ఎంతో సావధానంగా తనకు తెలిసిందంతా చెప్పాడు బాబా భక్తుడు. ఇదంతా ఇలా జరుగుతుంటే ...తెలతెలవారబోయి, వచ్చిన పని మరచి ఆ దొంగ తన మానాన వెళ్ళిపోయాడు. ఆ దరిమలా ఆ దొంగలో కూడా పరివర్తన వచ్చిందనీ చెబుతారు. (Ancient One) ఈ విషయంలో బాబా మండలి సభ్యుడైన ఏరుచ్ ఏమన్నారంటే ... **Time and again I have been aksed whether devotion to Meher Baba should remain as a joy in our hearts or shared with others who never heard about Him or enjoyed His presence in our midst.** ఆలోచించండి..సమిష్టిగా., ❀

ప్రత్యేకం

# అమరతిథి

**మల్లాది కృష్ణానంద్**



బాబా ట్రస్టు, చైర్మన్ భావూ కల్చూరి బాబా ప్రేమికులను ఆహ్వానిస్తూ అమరతిథి విశిష్టతపై తన స్వాగతోపన్యాసంలో ఇలా వ్యాఖ్యానించారు.

"ప్రియతమ మెహెర్‌బాబా సశరీరులుగా మనల్ని కలవటం మానేసిన రోజుని అమరతిథి గుర్తుచేస్తుంది.

అవతారుడు సర్వే సర్వత్రా వున్న వైనానికి అర్థం పడుతుందీ రోజు.

ప్రియతమ బాబా భౌతికంగా మన మధ్యన లేకపోయినా తమ కార్యక్రమాల్ని యాధావిధిగా నిర్వహిస్తున్నారు.

ఇది వారి విశ్వకార్యక్రమం. అది ఏమిటో మనకెవ్వరికీ అంతుబట్టదు. ఆ సంగతి అలా వుంచితే, బాబావారు సశరీరులుగా వున్నప్పుడు తమ కార్యక్రమాన్ని రెండు స్థాయిలో చేసేవారు.

ఒకటి మనందరి కళ్ళకి కనిపించే భౌతిక ప్రపంచం, రెండవవది మన కళ్ళకి కనబడని ఆంతరంగిక ప్రపంచం ద్వారా తమ దగ్గరకి వచ్చిన అందరి సంస్కారాలనీ ఆయన తీసుకొనేవారు. తన వద్దకు రాని వారికీ ఈ వరాన్ని ప్రసాదించే వారు.

సద్గురువులు ఐదుగురు. వీరి బాధ్యతలు దైవీ ప్రణాళిక ప్రకారం వుంటాయి. అవతారుని పని యావత్తు సృష్టినీ ఆధ్యాత్మికంగా ముందుకు ఒక్క త్రోపు త్రోయటం.

ఈపని సద్గురువులు వల్ల కాదు. వాళ్ళు చేయలేరు.

అందుకనే భగవంతుడు మానవ రూపం ధరించి అవతరిస్తున్నది. ప్రపంచాన్ని ఆధ్యాత్మికంగా ముందుకు తీసుకువెళ్ళేది.

ముందుకు తీసుకు వెళ్ళటమేమిటి? ఒక్క త్రోపు తోయట మేమిటి?

అవతారుడు ప్రాణి కోటి యొక్క చైతన్య స్థాయిని పెంచుతాడు.

వాయు దశ నుంచి అన్ని దశల్లోని ప్రాణులకీ అవతారుని వరం లభిస్తుంది.

రాయి, లోహం, కూరాకు పురుగు, చేప, పక్షి, జంతువు వంటి వివిధ దశల్లోని ఆత్మకీ, మనుష్యులకీ కూడా అవతారుడు వల్ల చైతన్య స్థాయి పెరుగుతుంది.





సద్గురువు కూడా చైత్య స్థాయిని పెంచగలడు. అయితే ఆయన మండలి (సర్కిల్) లో వారికి మాత్రమే అలా చేయగలడాయన. కుక్క, పిల్లి, చిలుక వంటి పెంపుడు జతువులకి కూడా సద్గురువు చైతన్య స్థాయిని పైకి త్రోయ గలడు.

కానీ, అవతారునిలా, ప్రాణులందరకీ, ఆధ్యాత్మిక లబ్ధిని కల్గించలేడు. అందుకనే, అవతారుడు దిగి వస్తున్నాడు. యావత్తు మానవాళికి ఆధ్యాత్మికోన్నతి కల్గిస్తున్నాడు. ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి. ఎందరో అవతార పురుషులున్నారు. ఒక్కో మతానికి వొక్కో అవతారుడు. మతాలు వేరైనా అవతారుడు ఒక్కడే. జొరాస్టరు, మెహెర్‌బాబా ఒక్కరే. ప్రతి యుగంలో భూమిపై అవతరిస్తున్న పరాత్పరుడు వొక్కడే. పేరు, రూపం, రంగు వేరు అంతే.

అలా ఎందుకు అంటే, ఆయా కాలమాన పరిస్థితులకి తగ్గట్టుగా పై నుంచి దిగి వస్తాడు పరిస్థితులకి తగ్గట్టు ప్రవర్తిస్తాడు. ఐతే, ప్రజలకీ సంగతి అర్థం కాదు. ఒక్కటే అన్న భావన తెలీయక మతాల మధ్య అడ్డుగోడలు కట్టుకుని ఒకరిపై ఒకరు కత్తులు దూస్తాము. రక్తపాతం సృష్టిస్తాము. ఈ మతాల మధ్య వైరుధ్యం, పోరాటం – ఇద్దరు సోదరులు కొట్టుకోవటమే. ఒకరి నొకరు చంపుకోవటమే. మనం మతాల మధ్య బేధ భావం సృష్టించ కూడదు.

ఈ వేళ అమరతిథి నాడు ఈ సంగతి మనం బాగా గుర్తుంచు కోవాలి. యుగ యుగాలుగా అవతరిస్తున్న దేవ దేవుడు ఒక్కడేనన్న నగ్న సత్యాల్ని మనం బాగా జ్ఞాపకం పెట్టుకోవాలి. మనం అదృష్టవంతులం. అందుకే మనకీ ఎరుక కలిగింది. మనం మతం వెనుక కాకుండా, ఈ మతాలు ఘోషించే సత్య సూక్తం వైపు కదిలి వెళ్ళాలి.

అవతారుడు శరీరం వదిలిపెట్టినా, సజీవంగానే వుంటారు. తమ విశ్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే వుంటారు. ఒక రోజా, రెండు రోజులా, వందేళ్ళ వరకూ అవతారుడు చురుకుగా పనిచేస్తూనే వుంటారు. ఈ కాలంలో మీరు పిలిచినా, పిలవక పోయినా మీకు సహాయం చెస్తాడు. అయితే వంద ఏళ్ళు అయ్యాక ఆయన విశ్రాంతికి వెళ్ళి పోతాడు. అప్పుడు కేవలం పిలిచితే పలికే దైవం – అవతారుడు.

బాబా సశరీరం వదిలి 42 సంవత్సరాలయింది. విశ్వ వ్యక్తీకరణ 58 సంవత్సరాలు పడుతుంది. ఈ వచ్చే 58 సంవత్సరాలు బాబా ఎప్పటిలానే మన మధ్య భౌతికంగా వున్నట్లుగానే వుంటారు. ఆ దరిమిలా మనస్ఫూర్తిగా పిలిస్తే పలుకుతారు. అవతారుడు సర్వ శక్తిమంతుడు. ఆయనకి రేపు లేదు. నిన్న అసలే లేదు. భగవంతునికి వున్నది కేవలం నేడు మాత్రమే. పరాత్పరుడికి అన్ని రోజులు నేటి క్రిందనే లెఖ్ఖ. మరచిపోకండి. అమరతిథి కూడా అంతే. నిన్న, రేపు లేదు. అమరతిథికి కేవలం ఈ వేళ మాత్రమే. నిన్న, రేపు మరచి పోవాలి. అప్పుడే మనకి 'నేడు' ఈనాడుగా మారుతుంది.

**(42వ అమరతిథి సందర్భంగా భావూజీ ప్రసంగ పాఠం పునర్ముద్రితం)...**

# ప్రత్యేకం మెహెర్‌బాబా సమాధి



మెహెర్‌బాబా 1894 ఫిబ్రవరి 25న పూనేలో జన్మించారు. మెహెరాబాద్‌కు 1923 మే నెలలో వచ్చారు. మెహెర్‌బాబా సమాధి చిన్న ఎత్తైన కొండపైన వుంది. ఈ ప్రాంగణాన్ని ఎగువ మెహెరాబాద్ అని, ప్రధాన రహదారికి ప్రక్కనే గల ప్రాంతాన్ని దిగువ మెహెరాబాద్ అని వ్యవహారికంగా పిలుస్తున్నారు. ఈ ఎగువ – దిగువ మెహెరాబాద్‌ల నడుమ డోన్ – అహ్మద్‌నగర్‌లకు వెళ్ళే రైలు మార్గం వుంది. ఈ రైలు మార్గానికి సమీపంలో మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో వినియోగించిన ఒక పోస్టాఫీసు భవనం వుండింది. ఈ భవంతిలో ఓ పెద్ద హాలు, వరండా మాత్రం వుండేది. మెహెరాబాద్‌కు బాబా క్రొత్తగా వచ్చిన రోజుల్లో ఈ పోస్టాఫీసు బిల్డింగు ఒక్కటే కాస్త నివాసయోగ్యంగా వుండేది. దాంతో మెహెర్‌బాబా, ఆయన మండలి సభ్యులు ఈ భవనంలోనే వుండేవారు. బాబా తన అవతార కార్యక్రమంలో భాగంగా మెహెరాబాద్‌లో చాలాకాలం వున్నారు. ఆది 1927 ఏప్రిల్ నెలలో ఓ రోజున ఎగువ మెహెరాబాద్‌లో వాహ్యాళిగా తిరుగుతూ, ఒక ప్రదేశంలో ఆగి ఓ పెద్ద గొయ్యిని త్రవ్వమని తన మండలివారిని ఆదేశించారు. ఈ గొయ్యి ఆరు అడుగుల పొడవు, ఆరడుగులు లోతు, నాలుగు అడుగులు వెడల్పు ఉండేలా త్రవ్వారు. ఈ పని 1927 జూలై – ఆగష్టు నెలలో జరిగింది. బాబా తరచు ఇక్కడ ఏకాంతవాసం వున్నారు.

ఐతే, 1927 డిశంబరు 20 న ఏకాంతవాసం ఉంటానని వెళ్ళిన అవతారుడు 1928 ఫిబ్రవరి 26 దాకా ఈ గొయ్యిలోనే ఉన్నారు. ఆ రోజుల్లో ఈ గొయ్యిగదిపై తాత్కాలికంగా





రేకులతో ఓ ఆచ్ఛాదన ఏర్పాటు చేశారు. 1930 లో పోస్టాఫీసు గదిని పడగొట్టేయాలని ప్రభుత్వం తాకీదు ఇచ్చింది. ఆ ప్రాంతమంతా రైల్వే శాఖవారికి చెందుతుందని పేర్కొన్నారు. దాంతో పోస్టాఫీసును పడగొట్టేశారు. ఈ పోస్టాఫీసును పడగొట్టగా వచ్చిన రాళ్ళతో ఎగువ మెహెరాబాద్‌లో బాబా ఏకాంతవాసమున్న గొయ్యి గదిపై నేడు మనం చూస్తున్న రీతిలో గది, డోం నిర్మాణం బాబావారి ఆదేశాల ప్రకారం 1938లో చేపట్టారు.

ఆ మాదిరిగా మెహెరాబాద్‌లో తొలి రోజులలో బాబా బస చేసిన పోస్టాఫీసుకు – నేటి బాబా సమాధికి మనకు తెలియని లింకు వుంది.

Samadhi has become the divine Post office of the Avatar... అని బాబా ప్రేమికులు అభివర్ణిస్తారు. ఆ రోజుల్లో మెహెర్‌బాబా ఏకాంతవాసం వుండే ఈ గొయ్యిగది రాబోయే రోజుల్లో మెహెర్‌బాబా సమాధిగా వుంటుందని ఎవరూ వూహించలేదు. ఆ దరిమలా 1938 ప్రాంతంలో ఓ స్విర్జలాండ్ దేశీయురాలు, బాబా ప్రేమికురాలు, హెలెన్ డాహమ్ అనే ఆమె బాబా సమాధిలోని ఆ ఎగుడు దిగుడు రాళ్ళపై అందమైన కుడ్య చిత్రాలను పెయింట్ చేసింది. అలాగే, సమాధికి ఉత్తరాన గల కిటికీని మూసివేసి ఒక ప్లే వుడ్‌పై బాబా వారి చిత్రాన్ని ఆమె అందంగా చిత్రించి అలంకరించింది. బాబా ఈ కుడ్య చిత్రాలను ఎంతగానో అభిమానించారు. ఐతే వాటి spiritual significance మాత్రం బాబా ఏమీ ప్రత్యేకంగా చెప్పలేదు.

ఆ తర్వాత కొంతకాలానికి ఉత్తరాన కిటికీవైపు వున్న ఫోటో తీసేసి కిటికీని తెరచి వుంచారు. అలా చాలాకాలం వుంది. ఆ తర్వాత మెహెర్‌బాబా ఓ సందర్భంలో రానో గెల్లీ అనే మరో పాశ్చాత్య బాబా ప్రేమికురాలిని తెల్లని సాద్రాతో తాను కూర్చున్నట్లు వుండే చిత్రాన్ని గీయమన్నారు. నేడు ఈ చిత్రం దిగువ మెహెరాబాద్‌లో రాహూరీ క్యాబిన్‌లో అమర్చారు. సమాధి గదిలో ఉత్తరాన గల కిటికీకి హెలెన్ అమర్చిన చిత్రాన్ని తీసివేసి మరొక చిత్రం ఏదైనా ఏర్పాటు చేయాలా? బాబా అని రానో అడిగితే..... ఇప్పుడే కాదు... ఆ తర్వాత చూద్దాం అని బాబా క్లుప్తంగా అన్నారు. ఆ తర్వాత 1969 జనవరి 31న భౌతిక దేహం వదిలేశాక, బాబా సమాధిలో ఉత్తర కిటికీ భాగంలో బాబా ప్రేమికులు శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి గారు తీసిన ఫోటోను వుంచారు. ఈ ఫోటో ఫ్రేం చిత్రం బాబా సమాధిలో దాదాపు రెండున్నర దశాబ్దాలు పైగా వుంది. ఆ తర్వాత ఈ ఫోటోను సమాధి ప్రక్కనే వున్న బాబా గదిలో అమర్చారు. బాబా సమాధి అయిన తర్వాత ఈ ఫోటోలో బాబా మెడలో వేసి వున్న పూలహారంలో మెహెరామాయి రూపం దర్శనమిచ్చేది. ఇది సమాధిలో వున్న ఫోటోలో మాత్రమే కాదు. అలాంటి ఫోటోలున్న అందరి బాబా ప్రేమికుల ఇళ్ళలో చాలా స్పష్టంగా మెహెరామాయి ముఖభాగం స్పష్టంగా కనపడింది. ఆ దరిమలా ఉత్తర కిటికీ వైపు తెల్లని సాద్రా ధరించిన అవతారుడు మెహెరాబాద్‌లో కూర్చున్నట్లు వున్న

అందమైన తైలవర్ణ చిత్రాన్ని 1993 మార్చి 21న ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని 1933 ప్రాంతంలో పాశ్చాత్య బాబా ప్రేమికురాలు, ఎలిజిబెత్ పేటర్‌సన్ ఇటలీలో తీసింది. బాబా సమాధిలో ఈ చిత్రం బాగుంటుందని మెహెరామాయి సూచించింది.

అమెరికా దేశీయుడైన ప్రముఖ చిత్రకారుడు చార్లీ మోర్‌టన్ ఈ చిత్రాన్ని గీసాడు.

1954,1955 లో బాబా తన ప్రేమిక బృందాన్ని స్వయంగా ఈ ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఆ దరిమలా ఈ ప్రాంతాన్ని తన సమాధి ప్రాంగణంగా, రాబోయే 75 సంవత్సరాలలో ఓ గొప్ప యాత్రా స్థలమౌతుందని చెప్పారు.

మెహెర్‌బాబా 1969 జనవరి 31న దేహ త్యాగం చేశాక బాబా నివాసముంటున్న మెహెరాజాద్ నుండి నేరుగా ఆయన భౌతిక దేహాన్ని ఇక్కడకు తీసుకు వచ్చారు. బాబా ప్రేమికుల దర్శనార్ధం ఏడు రోజులపాటు ఉంచారు. ఆ ఏడు రోజులూ, రాత్రిం పగళ్ళు-24 గంటలూ బాబా ప్రేమికులు అవతారుడిని దర్శించుకున్నారు.

సాధారణ మానవులకు తుది శ్వాస వదిలిన కొన్ని గంటల్లోపే అంత్యక్రియలు నిర్వహించడం కద్దు. లేనిపక్షంలో మానవ దేహంలో అనేక పరిణామాలు తలెత్తి, పరిస్థితులు విపత్కరంగా వుంటాయని మనమందరకూ తెలుసు. ఐతే, 1969 జనవరి 31 మధ్యాహ్నాం 12.15 నిముషాలకు మెహెర్‌బాబా భౌతిక దేహం వదిలితే, ఆయన శరీరంలో ఎలాంటి మార్పులూ లేవు. ఏడు రోజుల తర్వాత కూడా ఆయన ముఖం చిరునవ్వులు చిందిస్తున్నట్లే ప్రశాంతం వుంది. ఆ వదనాన్ని బాబా ప్రేమికులు ఎందరో దర్శించుకున్నారు.

బాబా ప్రేమికులు దేశ, విదేశాల్లో వున్నవారు ఎందరో బాబా దేహం వదిలేశారని పలు ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకుని హుటాహుటిన, ఉన్నఫళంగా మెహెరాబాద్‌కు బయలుదేరారు. మేం వస్తున్నాం.. మాకు బాబా దర్శనం ఇప్పించండని టెలిగ్రాంలు ఇచ్చారు. వారి ఆవేదనలు అభ్యర్ధనలు అర్ధం చేసుకున్న మండలివారు, బాబా దేహాన్ని అలా ఏ రోజుకారోజు అన్నట్లు ఏడు రోజులపాటు గొయ్యి గదిలోనే వుంచారు. అప్పటికీ స్థానిక వైద్యులు తక్షణం సమాధి ఏర్పాట్లు చేపట్టాలని, లేదంటే బాబా దేహం పాడైపోగలదని హెచ్చరించారు. కానీ, ప్రేమికుల ఒత్తిడులకే మండలి ప్రాధాన్యత ఇయ్యవల్సివచ్చింది. అమెరికా, యూరోప్ తదితర దేశాల నుండి, మన దేశంలోని అనేక మారుమూల ప్రాంతాల నుండి ప్రేమికులు అశేష సంఖ్యలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, తమ ప్రియతముడిని ఆనాడు దర్శించుకున్నారు.

ఆనాడు అవతారుడిని దర్శించుకున్న విశేష ప్రేమిక జనవాహినిలో ఈ రచయిత కూడా వున్నాడు. అప్పుడు ఈతని వయస్సు కేవలం పది సంవత్సరాలు. మెహెర్‌బాబాని సమాధిలో వుంచిన నాల్గవ రోజు నుంచి ఏడవ రోజు దాకా తన తల్లి సుశీలా కృష్ణతో బాబా సమాధి ప్రాంగణంలో గడిపారు. అవతార దర్శన భాగ్యం కల్గింది.

అనంతరం,ఏడవ రోజైన-1969 ఫిబ్రవరి 7వ తేదీన మధ్యాహ్నాం 12.15 ని. -



మెహెర్‌బాబా భౌతిక దేహంపై ఎర్రని మృత్తిక అందజేశారు. బాబా ప్రేమికులు తలా ఒక పిడికిలి అందజేశారు. బాబా దేహాన్ని అలా ఏడు రోజులు ఉంచుతారని ముందుగా ఎవరూ ఊహించ లేదు. ఏరోజుకారోజు ప్రతిరోజూ బాబా దేహాన్ని సమాధి చేయాలని స్థానిక డాక్టర్లు పట్టుపట్టేవారు. ఐతే బాబా దేహంలో ఏమైనా మార్పులు వస్తే తక్షణమే ఆ మాదిరిగా చేద్దామని, లేదంటే దూర ప్రాంతాల నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వచ్చే బాబా ప్రేమికలోకానికి వీలుగా సమాధి కార్యక్రమాన్ని వాయిదావేయాలని మండలివారు భావించారు. చివరాఖరకు, ఫిబ్రవరి 7వ తేదీన, బాబా దేహం వదిలిన ఏడవరోజున, రావల్సిన వాళ్ళందరూ వచ్చారన్న సంగతి రూఢి అయ్యాక, బాబా సమాధికి తగిన ఏర్పాట్లు బాబా మండలివారు చేశారు. ఆశ్చర్యం ఏమంటే, బాబా దేహం వదిలిన ఏడవ రోజున కూడా బాబా వదనం చాలా ప్రశాంతంగా పసిడి కాంతులీనుతూ వుంది. అది జనవరి 1969 వ సంవత్సరం. ఇప్పటి మాదిరి సాంకేతికంగా గొప్ప ప్రగతి సాధించని రోజులవి అని గమనించాలి...

జొరాస్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం ఆ రోజు మెహెర్‌బాబా పుట్టిన రోజయ్యింది. ఇదంతా మనకు కాకతాళీయం. కానీ అవతారునికి అంతా అవగతమే.

I AM NEVER BORN. I NEVER DIE. YET EVERY MOMENT I TAKE BIRTH AND UNDERGO DEATH....ALTHOUGH I AM PRESENT EVERYWHERE ETERNALLY IN MY FORMLESS INFINITE STATE, FROM TIME TO TIME I TAKE FORM. THIS TAKING OF FORM AND LEAVING IT IS TERMED MY PHYSICAL BIRTH AND DEATH. ఇది మెహెర్‌బాబా తన ప్రేమికులకు ఇచ్చిన సందేశం. ఇది అక్షర సత్యం. నమ్మినవారికి కొంగు బంగారం. కంటికి రెప్పలా తన ప్రేమికులను మెహెర్‌బాబా కాపాడతారు. నిత్యం వారి మనస్సుల్లో వచ్చే అశేష ప్రశ్నలకు క్షణంలో జవాబిస్తాడాయన.

ఐతే, ఇది వ్యక్తిగతం. ప్రతివారి హృదయాల్లో వున్న మెహెర్‌బాబా, వారి హృదయాల్లో నిత్యం సంభాషించే మౌన, ప్రేమావతారుడు. దివ్యావవతారుడిని నమ్మి భజియించడం, తరించడం మన పూర్వజన్మ సుకృతం.ఆ దరిమలా,1971 నవంబరు 14, ఆదివారం రోజున బాబా సమాధిపై ఇటాలియన్ పాలరాయిని ఏర్పాటు చేశారు. ఆ పాలరాయిపై ఇలా చెక్కించారు.

**ETERNAL BELOVED**

**AVATAR MEHER BABA**

**FEBRUARY 25 1894 - JANUARY 31 1969**

**I HAVE COME NOT TO TEACH BUT TO AWAKEN**

ఆ దివ్య ప్రాంగణం 2012 జనవరి 31న విశేష బాబా ప్రేమిక జన సందోహంతో కళ కళలాడబోనుంది. వారందిరికీ ఈ వ్యాసంతో, మెహెర్‌బాబా పత్రిక పక్షాన ప్రత్యేక స్వాగతం పలుకుతున్నాం. జైబాబా...

# మెహెర్‌బాబాతో కృష్ణ నాయర్

**మూలం: Tears of Joy**
**శ్రీ అన్నా ఖండాలే, మెహెరాబాద్.**
**తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్.**

# మా సిలోన్ యాత్ర

1940 నవంబరు 3న, కొంతమంది పురుషమండలితో కలిసి బాబా సిలోన్‌లో పర్యటించారు. సిలోన్‌లో కేండి కొండ ప్రాంతంలో ఒక బంగళాను అద్దెకు తీసుకుని, ఆ ప్రాంతంలో గల మస్తులతో బాబా సాంగత్యం చేశారు. చట్టిబాబా కూడా సిలోన్ పర్యటనకు వచ్చాడు. పగటి పూట చట్టిబాబా పనులు చూసుకోవడం, రాత్రిళ్ళు బాబా గదికి కాపలా వుండటం నాకప్పగించిన పని. రోజూ చట్టిబాబాకు బాబా స్నానం చేయించేవారు. అయితే నవంబరు 11న మాత్రం చట్టిబాబానే బాబాకు స్నానం చేయించాడు. చట్టిబాబా అమితానందంతో పది – పన్నెండు బక్కెట్ల నిండా నింపిన మంచినీటితో ఆరోజు బాబాకు స్నానం చేయించాడు.

నవంబరు 17న చట్టిబాబా కోపంతో ఏమీ తినలేదు. పెట్టిన గిన్నెలూ గట్రా దూరంగా గిరవాటేశాడు. నేను చిన్నపిల్లవాడిని ఆకలిగా వుంది అంటూ కేకలు వేయడం మొదలెట్టాడు. మండలి సభ్యులు ఏదైనా తినిపించుదామని ప్రయత్నిస్తే వారిని దగ్గరకే రానీయలేదు. రెండు బక్కెట్లు నీళ్ళు తెప్పించి, తన గదినిండా వాటిని చల్లి, ఆ తర్వాత నీళ్ళు జల్లిన గదిలో చట్టిబాబా కూర్చున్నాడు.

బాబా అతనితో ఆరోజున ఆధ్యాత్మిక కార్యక్రమం జరిపారు. ఆ మర్నాడంతా చట్టిబాబా నవ్వుతూ కనిపించాడు.

ప్రధానంగా నా పని ఏమంటే రాత్రిళ్ళు బాబా పడుకున్న గది బయట కాపలాదారుడిగా, ఒక శిల మాదిరిగా ఏమీ కదలకుండా కూర్చోవాలి.

నవంబరు 29న బాబా చట్టిబాబాను వదిలి తన గదిలోకి వెళ్ళాక చట్టిబాబా కోపంతో ఆ గది కిటికీ అద్దాలను తన పిడికిళ్ళతో పగులగొట్టేశాడు. ఇది తెలిసి బాబా అతనిదగ్గర కొచ్చి దగ్గరగా కొద్దిసేపు కూర్చున్నారు. బాబా తిరిగి గదికి వెళ్ళాక, చట్టిబాబా ఆనందంగానే కనిపించాడు.

ఈ సమయంలోనే ఇంగ్లాండుపై జర్మన్ బాంబుల వర్షం కురిపించింది. అందుకే చట్టిబాబా అలా ఆగ్రహంతో కిటికీ అద్దాలు పగులగొట్టాడని, అతని కోపానికి కారణం బాబా వివరించారు.

మెహెర్‌బాబా జనవరి 2012

ఒకరోజు అర్ధరాత్రి చట్టిబాబా కూర్చుని హాహాకారాలు చేస్తూ గట్టిగా ఏడుస్తూ కూర్చున్నాడు. గదిలోని బక్కెట్లు గిరవాటేశాడు. బాబా గురకపెట్టి నిద్రలో వున్నారు. అతడి చప్పుళ్ళకు మండలి వారందరికీ నిద్రాభంగమయింది. ఇదిఇలా వుంటే నాలో నేను అనుకున్నాను కదా ఇదేం భగవంతుడు. అన్నీ తెల్సిన సర్వజ్ఞుడంటారు – అలా గురకతో నిద్రపోతున్నాడని మనస్సులో అనుకున్నాను. కొద్దిసేపటి తర్వాత బాబా లేచి, ఏమిటి ఆలోచిస్తున్నావ్? అని అడిగారు. అవును బాబా నీవు భగవంతుడివి. సర్వజ్ఞుడివి అంటారు. ఇది నిజమేనా? వాస్తవమా? అని అనుకుంటున్నానని, అనుమానంగా వున్నానని నిజాన్ని బాబాతో చెప్పాను.

అలా ఎందుకు అనిపించింది అని బాబా తిరిగి నన్ను అడిగారు. అవును బాబా – నేను రోజూ నీవు పడుకునే గది బయట కాపలా వుంటాను. ఆ కాపలాలో అటు ఇటు కదలకుండా, ఒక రాతి శిల్పంలా కూర్చుంటాను. నా కొద్దిపాటి కదిలకే, నా దుస్తుల అలజడి చప్పుడికి నీకు నిద్రాభంగం కల్గిందని చిరాకు పడతావ్? అలాంటిది, ఇక్కడ చట్టిబాబా చిందర వందర చేసేస్తున్నాడు. గందరగోళం సృష్టిస్తున్నాడు. గోల గోలగా వుంది ఈ ప్రాంతమంతా. ఇంతగా వున్నా కూడా నీవు చిద్విలాసంగా హాయిగా, గురక పెట్టల్లా ప్రశాంతంగా నిద్రపోతున్నావు. ఇంత తేడా ఎందుకు? ఎందువల్ల అని అనుకుంటున్నానని బాబాతో అన్నాను. నా మాటలు విని గమ్మున వుండు. మాట్లాడటం ఆపు అన్నట్లు హెచ్చరించి తన మానాన తిరిగి బాబా తన నిద్రలోకి జారుకున్నారు. ఆ తర్వాత నిద్రలేచాక మాతో మాట్లాడుతూ బాబా ఇలా చెప్పారు.

సిలోన్‌లో చాలా సంవత్సరాల తర్వాత పౌరుల యుద్ధం వస్తుంది. ఆ పనిని చట్టిబాబా నిర్వర్తిస్తున్నాడు. అందుకే అతడిని ప్రత్యేకంగా సిలోన్‌కు తీసుకొచ్చాను. చట్టిబాబా ఆ పనిలో నిమగ్నమయివుండగా నేను విశ్రాంతి తీసుకున్నానని చెప్పారు. ఇదంతా 1940 ప్రాంతంలో జరిగిన విషయాలు. ఐతే 1980 దశకం నుండీ ఇటీవల దాకా సిలోన్ ప్రస్తుతం శ్రీలంకలో సాధారణ జీవన పరిస్థితులు రెండు ప్రాంతాల నడుమ భీకర యుద్ధం జరిగింది. ఎందరో ప్రాణాలు కోల్పోయారు.

## జైపూర్‌లో పులి

1940 డిశంబరు నెలలో నేను బాబాతోపాటు జైపూర్‌లో వున్నాను. ఆ సమయంలో స్థానికంగా వుండే ఓ పెద్దాయన బాబా దగ్గరకు వచ్చేవాడు. ఆయన పురుషమండలి వారికి దగ్గర్లోనే పులి ఒకటి చాలామందిని చంపేసిందని చెప్పి, జాగ్రత్తగా వుండమని తరచు మమ్ముల్ని హెచ్చరించేవాడు. ఈ విషయాన్ని ఒకరోజున నేను బాబాతో చెప్పాను. ఈ వార్తని చట్టిబాబాతో కూడా నన్ను చెప్పమన్నారు. నేను చట్టిబాబాతో ఈ విషయాన్ని చెప్పగానే –'ప్రతి ఒక్కరూ ముక్కలు ముక్కలు కావల్సిందే' అని రెండవ ప్రపంచ యుద్ధాన్ని ఉద్దేశించి అన్నాడు. అంతేకానీ ఒక ఆపైన ఏమీ చెప్పలేదు.

**చట్టిబాబా వింత ధోరణి:**

1941 మార్చి ప్రాంతంలో బాబా క్వెత్తా అనే ప్రాంతంలో వున్నారు. చట్టిబాబా కూడా బాబాతో వున్నాడు. ఆ రోజుల్లో రాత్రిళ్ళు చాలా చలిగా, మంచుపడుతున్నట్లుండేది. రాత్రిపూట ఆ చలిలో కూడా ఆ మస్తు నగరమంతా తిరిగేవాడు. అంతేకాదు తెల్లారేసరికి చల్లని నీళ్ళతో స్నానం చేసేవాడు. ఒక వంద బక్కెట్ల నీళ్ళతో ఆయన స్నానం చేసేవాడు.

ఒకరోజున బాగా చలిగా వుండటంతో, చట్టిబాబా స్నానం చేస్తాడో? లేదో? నన్ను కనుక్కోమన్నారు బాబా. నేను వెళ్ళి అలాగే ఆయన్ని అడిగాను. మొదట ఒక నవ్వు నవ్వాడు. ఆ తర్వాత స్నానం చేస్తానన్నట్లు తల ఊపాడు. ఆ తర్వాత బాబా ఆయనకి స్నానం చేయించారు. ఆ సమయంలో చలిగా వుందా? ఏమి? అని చట్టిబాబాతో అడగమని బాబా నాకు సంజ్ఞలు చేశారు. నేను అలా అడగగానే – చలా? నేను నిప్పుల కొలిమి మీద వున్నట్లుంది, నా శరీరం మండి పోతోంది అని ఆయన జవాబిచ్చాడు.

చన్నీళ్ళు స్నానం చేస్తూ మండిపోతున్నాననటావేమయ్యా అని ఆశ్చర్యపోతూ ఆయనతో అన్నాను. చట్టిబాబా బాబాకేసి తిరిగి చూసి – 'ఈ మంటలు నన్ను దహించివేస్తున్నాయని' అన్నాడు. బాబా ప్రతిరోజు ఉదయం 6 గంటలకు చట్టిబాబాకు స్నానం చేయించేవారు. ఆ సమయంలో నేను ఆమ్లెట్, గోధుమపిండితో చేసిన 'కాంగీ' అనే ఫలహారం తయారుచేసి ఆయన కోసం సిద్ధంగా వుంచేవాడిని. ఆయన స్నానం అయిపోగానే ఈ బ్రేక్‌ఫాస్ట్ తినేవాడయన.

ఒకరోజున వేడినీళ్ళు సిద్ధంగా వుంచమని బాబా నన్ను ఆదేశించారు. ఏ కారణంగానో నాకు ఆ పని చేయడానికి పది నిముషాలు ఆలస్యమయింది. దీంతో బాబాకు చాలా కోపం వచ్చింది. బాబా నన్ను చివాట్లు పెడుతూ, నేను సుష్టుగా తిని పడుకుంటూ పూర్తిగా బద్ధకస్థుడనయిపోయానని పురుషమండలితో అన్నారు.

బాబా గుస్తాజీతో సంజ్ఞలు చేస్తూ – ఈ కృష్ణనాయర్‌తో నేను వేగలేకపోతున్నాను. అతడ్నిక నేను క్షమించలేను. నీవయితే క్షమించు కానీ అన్నారు.

నీవే క్షమించలేకపోతే నేనెట్లా క్షమించగలను బాబా అని మౌనంలోనే వున్న గుస్తాజీ బాబాతో అన్నాడు.

ఎందుకంత నిర్లక్ష్యంగా వుంటావ్? అని బాబా తిరిగి నాపై కోప్పడ్డారు.

నీకు నెలకు పది రూపాయలు జీతం ఇస్తున్నాను. తిండి పెడుతూ – తిరిగి మీ అమ్మ కోసం డబ్బు పంపుతున్నాను. ఐనాకూడా నీవు సరిగ్గా పనిచేయడం లేదు. నీవు నా దగ్గర జీతం తీసుకుంటున్నావు కాబట్టి ఒళ్ళు వంచి నిజాయితీగా పనిచేయ్యాలి అని బాబా కోపంగా అన్నారు.

నేనూ అంతే వేగంగా – నేను నీ దగ్గర జీతం కోసం పనిచేస్తున్నాననుకుంటున్నారా? అని జవాబిచ్చాను.

అలాగయితే నా దగ్గర డబ్బులు ఎందుకు తీసుకుంటున్నావ్ అని బాబా హెచ్చరించారు.



మండలివారిలాగా నా నుండి ఏమీ ఆశించకుండా పనిచేయడం ఇంకా చాలా కష్టమైంది. అలా చేయాలంటే చాలా నిక్కచ్చిగా, ఎవరి దగ్గర తలవంచని వారే ఆ మాదిరిగా నా దగ్గర పనిచేయగల్గుతారన్నారు. నీవు ఎందుకూ పనికిరానివాడివన్నారు. నిన్ను ఏమన్నా నిరర్ధకమే, వృధానే సుమా అన్నారు.

నన్ను వదలి వెళ్ళిపోవడమే నీకు శ్రేయస్కరం అని బాబా తిరిగి కోపంగా అన్నారు.

నేను నిజంగానే డబ్బు కోసం ఇక్కడ పనిచేస్తున్నానని నీవు అనుకుంటే నేను తక్షణం ఇక్కడ్నుంచి వెళ్ళిపోతానన్నాను.

ఎక్కడికిపోతావ్? అని తిరిగి బాబా హెచ్చరించారు.

ఎక్కడ పనిదొరికితే అక్కడికి పోతాను. ఈ దేశంలో ఏదో మూలకి పోతానన్నాను.

నాపై ఏ మాత్రం ప్రేమ వున్నా నీవలా మాట్లాడేవాడివి కావు అని అంటూ, బాబా అక్కడ్నుంచి వెళ్ళిపోయారు.

నామనస్సు ఛిద్రమైంది. ఇక అక్కడ్నుంచి నిష్క్రమించాలని నేను స్థిరంగానే నిర్ణయించుకున్నాను. నేను వెళ్ళిపోదామని తలుపు దగ్గరకంటూ వెళ్తుంటే చట్టిబాబా బిగ్గరగా నవ్వడం వినిపించింది.

ఎందుకంతగా నవ్వుతున్నావని ఆ మస్తుని అడిగాను.

ఎక్కడికిపోతున్నావని చట్టిబాబా అడిగాడు. ఎక్కడోక్కడికి వెళ్ళిపోతానని చెప్పాను. అలా వెళ్ళడం వల్ల నీకేమీ తేడావుండదని చట్టిబాబా తిరిగి అన్నాడు.

చట్టిబాబా గట్టిగా నవ్వుతూ

"Go anywhere in the world but wherever you will go, He will be there. Then is No place where He is not".

ప్రపంచంలో నీవెక్కడికయినా వెళ్ళు అక్కడంతా మెహెర్‌బాబా వున్నాడు.

ఆయనలేని ప్రదేశం ఏముంది? అని ఆయన నన్నడిగాడు.

ఆ మస్తు మాటలు పట్టించుకోకుండా బయటకుపోదామని గది తలుపు తీసాను. బాబా నా ఎదుట నిల్చుని వున్నారు. నేనిక వెళ్ళిపోతున్నానని బాబాతో చెప్పాను.

మంచిది అన్నారు !! ఓకే. అలా వేళ్ళేముందు – చట్టిబాబాకు బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చి వెళ్ళమన్నారు. చట్టిబాబా ఫలహారం తినడం ముగించేలోగా నా కోపం, ఆవేశం చల్లబడ్డాయి. ఆ పిమ్మట బాబా నాకేసి చూసి ఇక వెళ్ళొచ్చు అన్నారు.

ఐతే, నేను వెళ్ళను ఇక్కడే వుంటానని బాబాతో వినమ్రంగా అన్నాను.

చట్టిబాబా అంతక్రితమే అన్న మాటల్నే బాబా అన్నారు.

నీవు ఎక్కడికైనా వెళ్ళు. నేను నీవెంటనే వుంటాను.

నేను నీతోనే, ఇక్కడా – అక్కడా అన్నింటా వున్నానని ప్రేమావతారుడు నవ్వుతూ అన్నారు. "Go anywhere, but I will always be with you.

I am in you, here, there and everywhere".

## నమే భక్త ప్రణశ్యతి

# బాబా సెంటర్లకు

అవతార్ మెహెర్‌బాబా మండలి సభ్యులు, మరి ఇతర బాబా ప్రేమికులు అవతారునికి ఏ విధంగా అంకితమయ్యారో తెలియజేసే పలు వాస్తవ జీవన రేఖా చిత్రాల గ్రంథం – **నమే భక్త ప్రణశ్యతి** ప్రతి బాబా ప్రేమికుడు తప్పక చదివితీరాలన్నది పలువురి పాఠకుల అభిప్రాయం. ఇదిఇలావుండగా, బాబా ప్రేమికులు శ్రీ ఏ. రాజగోపాల్, బెంగళూరు ఈ పుస్తకాన్ని తెలుగు ప్రాంతంలోని అన్ని బాబా సెంటర్లకు ఒక్కొక్క కాపీ చొప్పున తాము నిర్వహించే **డివైన్ లా ఫౌండేషన్, బెంగళూరు** తరపున ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

# మెహెర్ ప్రభు ...

అలాగే, బాబా ఆదేశాల మేరకు భావూజీ రాసిన మెహెర్ ప్రభు తెలుగు అనువాద గ్రంథాలు సంపుటి 1 & 2 లను శ్రీమతి దశిక నిర్మలాదేవి తెలుగునాట గల అన్ని బాబా సెంటర్లకూ ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు. కాగా, తెలుగునాట గల జిల్లా కేంద్రాలలోని బాబా సెంటర్ నిర్వహకులలో ఒకరు, తమ జిల్లాల్లో గల అన్ని సెంటర్లకు ఈ పుస్తకాలు అందజేసే బాధ్యత చేపట్టేందుకు అంగీకారం తెలిపిన వారికి తగిన పుస్తకాలు పార్శిల్ లేదా కొరియర్ ద్వారా పంపే ఏర్పాటు చేయగలము. స్థానిక సెంటర్‌లో చర్చించి ఆసక్తి గల బాబా ప్రేమికులు కేరాఫ్ మెహెర్‌బాబా పత్రిక చిరునామాకు (ఫోన్. 9959553218) ఒక లేఖ పంపవల్సిందిగా మనవి.

# ఖమ్మం గోల్డెన్ జూబ్లీ

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటరు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు, అంతర్జాతీయ ప్రేమిక సహవాస్ 10.08.2012 నుండి 12.08.2012 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆర్. రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనగోరు సాంస్కృతిక, పాటలు పాడు బృందములు తమ ప్రతిపాదనలను కేరాఫ్ హౌస్.నెం. 10-1-17, మామిళ్ళ గూడెం, ఖమ్మం-507 001 (98486 07718) త్వరలో పంపించవలసినదిగా కోరుతున్నారు.

## www.srimeherbaba.com

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19,20 తేదీలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. అలాగే అదే రోజున పత్రికను వెబ్‌సైట్ www.srimeherbaba.com సందర్శించగలరు.





## మంచి ఏర్పాట్లు

# అమరతిథి - ఆంధ్రా గెస్టుహౌస్

### ఉచిత ప్రయాణ సౌకర్యం

వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న బాబా ప్రేమికులను ఆంధ్రా రెస్ట్ హౌస్ నుండి బాబా సమాధి వద్దకు తీసుకొనివెళ్ళి, తీసుకొనువచ్చుటకు తగిన రవాణా ఏర్పాటు 29.01.2012 ఉదయం 10 గం.ల నుండి 01.02.2012 రాత్రి 8 గం.ల వరకూ ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ వై.యస్. రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. బాబా సమాధి దర్శనం కోసం టోకెన్లు కూడా ఆంధ్రా రెస్ట్ హౌస్ కార్యాలయంలోనే ఇవ్వనున్నామని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు శ్రీ వై.యస్.రావు, (09848111671) ను సంప్రదించగలరు.

**6 కాటేజీలు–**

ఆంధ్రా రెస్ట్ హౌస్‌లోని రెండవ అంతస్థులో రూ. 3.5 లక్షలు ఖర్చుతో నిర్మించ తలపెట్టిన ఆరు కాటేజీలు మార్చి, 2012 నాటికి పూర్తిచేసి అందజేయనున్నట్లు వై.యస్.రావ్ తెలిపారు. ఈ ఆరు కాటేజీలను బాబా ప్రేమికులు శ్రీ యన్.మహేశ్వరరావు – సికింద్రాబాద్, శ్రీ ఎ.వి.యస్.శర్మ – నాసిక్, శ్రీ సి.హెచ్.సాంబశివరావు – హైదరాబాద్, శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి – రాజమండ్రి, శ్రీ ఉత్తమ్.గులాబ్‌దాస్ పాంచాల్ – ముంబాయి, శ్రీ కె.యస్.ప్రకాశరావు – పూరి, ఒరిస్సా.. అందుకోనున్నారని ఆయన తెలిపారు.

# నర్సరావుపేట స్వర్ణోత్సవాలు

నర్సరావుపేట కేంద్రం స్థాపించి 50 సంవత్సరాలుఅయింది. ఆ సందర్భంగా 30.12.2011 ఆదివారం స్వర్ణోత్సవాలు ఘనంగా జరిగాయి. సహవాస్ కార్యక్రమాన్ని శ్రీ మెహెర్ విజయ్ నిర్వహించారు. కేశవరావు బృందం, అద్దంకి, చిలకలూరిపేట కేంద్రముల వారిచే భజనలు నిర్వహించారు. శ్రీ సి.హెచ్.ప్రసాద్ కేంద్రం యొక్క 50 సంవత్సరాల చరిత్రను వివరించారు. సాయంత్రం 5 గంటలకు పురవీధుల్లో ఊరేగింపు జరిపారు. శ్రీ బి.రామకృష్ణయ్య, శ్రీ పి.యస్.కె.శర్మ, శ్రీ కనకయ్య, శ్రీ యాగంటి సుబ్బయ్య, శ్రీ పద్మనాభరెడ్డి బాబా సందేశాలపై ప్రసంగించారు.

శ్రీ అచ్యుతరావు బాబా సెంటరు అభివృద్ధికి కృషిచేసిన వ్యవస్థాపకులు శ్రీ సుందర శివరావు, శ్రీ నాగసరపు రామచంద్రరావు, శ్రీ మల్లాది గోపాలక్రిష్ణమూర్తి, వంకాయల నరసింహారావు తదితరుల సేవలను గుర్తుచేశారు.

# రాలిన ధృవతారలు

## (2011 జనవరి - 2012 జనవరి)

ఈ ఏడాదిలో (2011 జనవరి - డిశంబర్) ఎందరో బాబా ప్రేమికులు - నిరంతరం బాబా సేవలో - నామస్మరణలో గడిపినవారు, అనర్గళంగా అవతారుని దివ్యత్వాన్ని పలువురికి చాటి చెప్పిన పెద్దలు డాన్ ఇ స్టీవెన్స్, జి.యస్.ఎన్.మూర్తి, బాలగోపాల భాస్కరరాజు లాంటివారు బాబా పిలుపు అందుకుని ఆయనలో ఐక్యమయ్యారు. 2012 నూతన సంవత్సరంలో అడుగిడేముందు, గత సంవత్సరం రాలిపోయిన ఆణిముత్యాల వంటి వారినందరినీ ఒకసారి మనసారా స్మరించుకుందాం. పరిశీలించండి - ఆ మహామహుల జాబితా.

| | |
|---|---|
|  | 2011 జనవరి, 2న సాయంత్రం 5.30 ప్రాంతంలో శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి, 42వ అవతారుని అమరతిథికి హాజరయి హైదరాబాద్‌కు తిరిగి వస్తూ ఘోర కారు ప్రమాదంలో తుదిశ్వాస విడిచారు. |
|  | 2011 జనవరి, 22న ఉదయం 7 గంటలకు పి. గణపతిరావు, హైదరాబాద్, శ్వాస సంబంధ వ్యాధితో బాధపడుతూ బాబా నామస్మరణతో కన్నుమూశారు. |
|  | 2011 ఫిబ్రవరి, 15న శ్రీ పెమ్మరాజు కృష్ణారావు, ఏలూరు సొంత పనుల మీద ద్వారకా తిరుమల వెళ్ళి, అక్కడే సునాయాసంగా తుదిశ్వాస విడిచారు. |
|  | 2011 ఏప్రిల్, 26న మెహెర్‌బాబాకే తన జీవితాన్ని అంకితమిచ్చిన పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్-ఇ-స్టీవెన్స్ లండన్‌లో అక్కడి స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6.15కు బాబాలో ఐక్యమయ్యారు. |
|  | 2011 ఏప్రిల్, 28న జి.యస్.యన్.మూర్తి ఉత్తరప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో తుదిశ్వాస విడిచారు. మౌనవతారుని శిష్యుడు వాచాలకుడుగా తన ప్రసంగాలకు ఎప్పుడూ 'కామా' పెడుతున్నానని ఫుల్‌స్టాప్ కాదని చమత్కరించేవారాయన. |





| | | | |
|---|---|---|---|
|  రథో |  మురళీధర్ |  భాస్కరరాజు |  రాఘవులు |

2011 మే, 12న ఉ. 10.45 త్రినాధ్ రథో విశాఖపట్నంలో తీవ్ర గుండెపోటుతో తుది శ్వాసవిడిచారు. 2011 జూన్, 14న ఏలూరు సెంటర్ బాబా ప్రేమికులు కర్రి మురళీధర్ (58) బాబాలో ఐక్యమయ్యారు. గొప్ప స్నేహశీలి, పలువురికి సహాయం అందించే స్వభావంగలవాడుగా మురళీధర్ ప్రతీతి.

2011 అక్టోబరు, 18న బాబా ప్రేమికులు శ్రీ బాలగోపాల భాస్కరరాజు, తాడేపల్లిగూడెం మ. 2.15 కు బాబాలో ఐక్యమయ్యారు. సుమారు ఒక అర్ధ దశాబ్దం పైగా శ్రీ భాస్కరరాజు తన ప్రత్యేక 'బుర్రకథ కథాగానం ద్వారా బాబావారి నామాన్ని దశ దిశలా వ్యాప్తిచేయడానికి విశేష కృషిచేశారు.

శ్రీ ఏ.వి.రాఘవులు విజయవాడ 26 - 12- 2012న తుదిశ్వాస విడిచారు.

2011 ఆగష్టు, 13న విజయనగరం బాబా సెంటర్ అధ్యక్షులు శ్రీ నల్ల వెంకట నాయుడు, తెల్లవారురఘాముున తుదిశ్వాస విడిచారు. 2011 అక్టోబరు, 7న డా|| టి.వెంకటస్వామి, హైదరాబాద్ బాబాలో లీనమయ్యారు. 2011 అక్టోబరు, 8న హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ చంద్రకాంత్ గారి రెండవ కుమారుడు మెహెర్ కాంత్ భార్య శ్రీమతి రూబీ అత్యంత పిన్న వయస్సులో బాబా నామస్మరణలో కన్నుమూసారు. 2011 డిశంబరు, 16న రామాయంపేట, సెంటర్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.వి.దాస్ బాబా నామస్మరణలో తుది శ్వాసవిడిచారు.

2011 జనవరి-డిశంబర్ సంచికలలో ప్రత్యేక శీర్షికలుగా మెహెర్‌బాబాతో నా జీవితయాత్ర కేశవ్‌నారాయణ్ నిగం జీవిత చరిత్రను ధారావాహిక సీరియల్ 2011 మార్చి వరకూ ప్రచురించాం. అనంతరం 2011 జులై నుండి నవంబరు వరకు భగవదన్వేషకుని యదార్ధ జీవిత గాధ, బాబా తొలితరం మండలి సభ్యుడైన 'ఫ్లీడర్' గురించి ధారావాహిక సీరియల్ ప్రచురించి, తెలుగు పాఠకులందరికీ విశేష సమాచారం అందజేసే ప్రయత్నం చేశాం. ప్రస్తుతం 2011 డిశంబరు నుండి అవతారుని సేవకునిగా సేవ చేసుకుని తరించిన శ్రీ కృష్ణ నాయర్ స్వీయాను చరిత్రను సీరియల్‌గా ప్రచురిస్తున్నాం.

అవతారుని చిన్ననాటి స్కూలు స్నేహితుడు కొత్వాల్‌సాబ్, రావ్ వెంకట్రామిరెడ్డి గురించి అత్యంత అరుదైన చారిత్రక శీర్షికలతో పాటు ఎన్నో విశేష అంశాలను గత ఏడాది మెహెర్‌బాబా మాస పత్రిక తెలుగు పాఠకులకు అందించే ప్రయత్నం చేసింది.

పాఠకుల స్పందన ఏ పత్రికలకైనా అత్యవసరం.

మీ ప్రతి స్పందన మాకు మార్గదర్శకం కావాలి.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

*(గత సంచిక తరువాయి)*

1928వ సంవత్సరం సెప్టెంబరు నెలాఖరు నాటికి ఏకాంత, ఉపవాసాల పేరుచెప్పి బాబావారి ఆరోగ్యం దెబ్బతింది. 28వ తేదీన అయితే బయటకు కదలలేకపోయారు. అందుకే మండలివారున్న చోటుకు వెళ్ళలేదు. స్కూలు వైపుకీ వెళ్ళలేదు. మండలివారికి కబురుపెట్టారు. తమ దగ్గరకి రమ్మన్నారు. పిలిచిందే చాలు ఇంతకంటే మహద్భాగ్యం ఏముంటుంది మాకు అంటూ, అందరూ బిలబిలా వచ్చారు. ఇక్కడ అంతగా బాగా వుంటున్నట్లులేదు. ఇక్కడినుంచి ఆశ్రమాన్ని ఎత్తివేస్తే ఎలా వుంటుంది అని బాబావారు అడిగారు. ఎవరికి తోచిన సలహా వాళ్ళిచ్చారు. వాళ్ళ అభిప్రాయం చెప్పారు. అందరి మాటల్నీ సాంతం విన్నారు. ఏకాభిప్రాయం లేదన్న సంగతి గ్రహించారు. సరే ప్రస్తుతానికి టోకాలోనే వుందామని తీర్మానించారు. మెహెరాబాద్‌లో లాగా, ఇక్కడ టోకాలో కూడా ఆశ్రమ వ్యవహారాల బాధ్యతని రుస్తుంకే అప్పగించారు బాబా. 'నువ్వు మా అందరికీ బడా సాహెబ్‌వి. నీకెలా మంచిగా అనిపిస్తే అలాచేయి. నీమాటకి ఎవరూ ఎదురు చెప్పరు' అని రుస్తుంకి చెప్పారు. బడా అంటే పెద్ద, సాహెబ్ అంటే దొర, ఇహ టోకాకి పెద్దదొర రుస్తుం గారే. అందరూ ఈ దొర గారి మాట ప్రకారం నడిస్తే, ఈ దొర గారు బాబావారి ఆజ్ఞ మేరకి నడుస్తారు. సభ ముగిసింది. సందేహం తీరింది. ఎవరి దారిన వాళ్ళు తమ పనులకి వెళ్ళారు.

మర్నాడు అంటే 29వ తేదీన బాబావారికి జ్వరం వచ్చింది. ఒళ్ళు ముట్టుకుంటే కాలిపోతుంది. తల పగులుతున్నట్లుందన్నారు. నడుం నెప్పి, పొట్టలో సమ్మెట పోట్లుతో కూర్చోడం కష్టంగా వుంది. అయినా దేవదేవుడు చిన్నారి దేముళ్ళతో రోజల్లా గడిపారు. ఉపవాస దీక్ష మానలేదు. అయితే ఒక సుగుణం ఏమిటీ అంటే, బాబావారు ఆ వేళ మెహెర్ మంజిల్ దాటి వెళ్ళలేదు.

రమ్జూ ఆ దారిని వెళ్ళుతుంటే, బాబావారు ఎలా వున్నావని అడిగారు. నేను బాగానే వున్నాను బాబా అన్నాడు. అయితే నేనెలాగున్నాను అంటావ్ అని అడిగారు. మీరా? మీరు నిన్న, మొన్న ఎలా వున్నారో ఈ వేళ అలానే వున్నారు అని అన్నాడు.

అంతేనంటావా? అని అడిగారు. అంతే బాబా! నాకు మీలో ఏమీ మార్పు కనబడటంలేదు ఎప్పటిలానే వున్నారని బదులు ఇచ్చాడు రమ్జూ.





నీకు తెలుసా! రాత్రి నాకు బాగా జ్వరం వచ్చింది. 105 డిగ్రీల టెంపరేచరు. రాత్రల్లా కొంచెంకూడా తగ్గలేదు. కాళ్ళు చేతులు మొద్దుబారిపోయాయి. వీపు పచ్చి పుండుగా మారింది, పడుకోవటం కష్టమయింది. ఒక్క సెకండు కూడా రెప్ప వాల్చలేకపోయాను. అంతకష్టం నీకు ఎదురైతే ఏమయ్యేదో తెలుసా? ప్రాణాలు వదిలేసేవాడివి అని చెప్పారు. వెంటనే మాట మార్చేస్తూ, యశ్వంత్ కేసి తిరిగి, నీకేమికావాలో కోరుకో అన్నారు. ఆ కుర్రాడి పూర్తిపేరు పండిట్ యశ్వంత్ మెహేందర్గి. వయస్సు ఎనిమిదేళ్ళు. చిన్నపిల్లవాడి క్రింద లెక్క. ఇతనివంటి చిన్నపిల్లలు చాలామంది ఆశ్రమంలో చదువుకొంటున్నారు. నీకేమికావాలో కోరుకోమంటే, అదీ తాము నమ్మిన భగవంతుడు స్వయంగా అడుగుతుంటే ఎలావుంటుంది. ఊహించడం కష్టం కదూ!.

'నీకేమికావాలి స్వర్గం, కారు, బొమ్మలు, స్వేచ్ఛ ఏమి కావాలి. భగవంతుడే కావాలా? ఏది కావాలిస్తే అది అడుగు నీ మనోభీష్టం నెరవేర్చుకోవాలంటే ఇదే సమయం. నిస్సందేహంగా, నిస్సంకోచంగా నీ కోర్కె ఏదైనా సరే ఫరవాలేదు, నేను నీ కోర్కె తీరుస్తాను అన్నారు బాబా.

యశ్వంత్ ఏమన్నాడో తెలుసా?

నాకేమి కావాలి బాబా! నువ్వు ఇలా వొళ్ళు హూనం చేసుకోవటం ఏమీ బాగా లేదు. నువ్వు అలా శరీరక యాతన పడుతుంటే చూడలేకపోతున్నాను.

నువ్వు పూర్తిగా కోలుకోవాలి. ఇదే నా కోరిక.

ఈ కోర్కె తీర్చు. ఇంకేమీ అక్కర్లేదు అన్నాడు.

బుడతడి మాటలకి రమ్జూ అవాక్కయ్యాడు. ఔరా! వీడు నిజంగా ప్రభు ప్రేమలో పండి పోయాడు. వీడు పిల్లాడు కాదు. నిజంగా పిడుగే వీడు అనుకొన్నాడు. మిగిలిన పిల్లలు యశ్వంతుడికి ఏమీ తీసిపోలేదు కదా. వాళ్లందరి కథలని సేకరించి పుస్తకం రాస్తే ఎలావుంటుంది అనిపించింది. మంజిల్ - ఇ - మీమ్ రోజుల్లో డైరీ వ్రాసుకొనేవాడిని. ఏ రోజు విశేషాలు ఆ రోజే గుర్తుగా, వైనంగా వ్రాసుకొనేవాడిని. ఇప్పుడు మళ్ళా అలా చేస్తే బాగుంటుందేమో ననుకొన్నాడు. అలా రమ్జూ అనుకొన్నాడో లేదో బాబావారు అదే

మాట శెలవిచ్చారు. బాబా ఆదేశాన్ని రమ్జూ చెవినవేసినవాడు రాక్ సాహెబ్.

ఆఘూ ఆలీ సాహస గాధని నువ్వు వ్రాయాలన్నది బాబావారి కోర్కె అన్నాడు. బాబావారి మాటని కాదంటానా? అలానే తప్పకుండా ఆఘూ ఆలీ కథ వ్రాస్తాను అన్నాడు రమ్జూ. అలా ఆ ప్రకారంగా, ఆఘూ ఆలీ కథకి శ్రీకారం జరిగింది.

'రుద్ధ కంఠములు – రుధిర హృదయములు' అన్న పేరుతో వెలుగుచూసింది.

ఆ పుస్తకానికి మూలం – చార్జీ డైరీలు. మెహెరాబాద్ రోజులనుంచీ ఏ రోజు సంఘటనలని ఆ రోజునే తన డైరీలో నిక్షిప్తం చేశాడు ఆయన. మరి అప్పటి హీరో ఆఘూ ఆలీ కావటంవల్ల, అతగాడి కథలు, సాహసాలు చార్జీ డైరీల్లో సవివరంగా చోటుచేసుకొన్నాయి.

రమ్జూకి అక్కరకి వచ్చాయి. 'నిన్ను విడిచి వుండలేనయ్యా' అనేవాడు ఆఘూ ఆలీ. ఎన్నిసార్లు తండ్రి వచ్చి తీసుకుపోయాడో చెప్పలేం. ఇంటికి తీసుకువేళ్ళటమే తడువు, తప్పించుకు పారిపోయి బాబావారి సన్నిధిని వ్రాలేవాడు ఆలీ. తప్పించుకోవటం అంటే నిప్పుతో చెలగాటమాడటమే. చండశాసనుడైన తండ్రి చేతిలోపడితే ఏమవుతాడో వూహించలేము. అయినా ఈ చిన్నారికి పొంచివున్న ప్రమాదం పట్టేది కాదు. నా ప్రభువుకు దూరంగా వుండలేను. దీపం పురుగు దీపాన్ని విడిచి వుండ లేదు. నేనూ అంతే, నా ప్రభువును విడిచి వుండలేనని ఆఘూ ఆలీ ఎంత సాహసానికైనా వెనుకాడేవాడు కాదు. ప్రేమాశ్రమం వదిలి వుండలేని కుర్రాడు వీడొక్కడే కాదు. వీడిలాటివాడే కళింగద్. వయస్సు 12 ఏళ్ళు, పూర్తిపేరు అబ్దుల్ వహబ్ కళింగద్. పేరును బట్టి చెప్పవచ్చు వీడు కూడా ఆఘూ ఆలీలాగా మహమ్మదీయుడని.

ఆఘూ ఆలీని వాడి తండ్రి బలవంతంగా తీసుకువెళ్ళిన రోజునే కళింగద్ కూడా ఇంటిదారి పట్టాల్సివచ్చింది. పెద్దన్నవచ్చి వెంటరారా అంటే ఏం చేస్తాడు. కిమ్మనకుండా బొంబాయికి బయలుదేరాడు.

అయితే దారిలో అన్న కళ్ళు కప్పి తప్పించుకొన్నాడు. కాసేపు కంగారుపడ్డా, వీడు ఎక్కడికిపోతాడు, ఎక్కడికీ పోడు టోకాలో తేలుతాడు. అనుకొంటూ, అన్న టోకా తిరిగి వచ్చాడు. అతగాడు ఊహించినట్లే కళింగద్ ఆశ్రమంలో కన్పించాడు. బాబాకి చెప్పి వాడిని తీసుకొని బొంబాయికి వాపసు బయలుదేరాడు. ఆ వేళ సెప్టెంబరు 29వ తేదీ. అంటే బాబావారికి జ్వరం తీవ్రంగా వచ్చినరోజు. యశ్వంతుడికి కోరిన వరమిస్తానన్న రోజు. మూడురోజులకి కళింగద్ అన్న మళ్ళీ టోకాలో వూడిపడ్డాడు. 'మా తమ్ముడని ఏం చేశారు. అప్పగించండి?, అని గొడవ మొదలిపెట్టాడు. ఏమైంది వీడికి అని కాసేపు ఆశ్చర్యపడ్డ మండలివారు, అసలు ఏమయిందో చెప్పవయ్యా! మాకు అర్థమయ్యేలా అని అడిగారు. 'ఓహో! వీళ్ళకి ఏమీ తెలియదు కామోసు' అని అనుకొన్నాక కళింగద్ మయమైనాడని బాధగా చెప్పాడు. ఇంటికి నాతోబాటే వచ్చాడు. ఎలా వచ్చాడో





అలానే మాయమయ్యాడు అన్నాడు. నిజంగానేనా అని మండలివారు అడిగారు. అబద్ధం ఎందుకు చెప్పాలి అని ఎదురు ప్రశ్నించాడు. బొంబాయి చేరిన రోజునే కనబడకుండా పోయాడన్నాడు. మీదగ్గరకు వచ్చాడేమోనని, టోకా వచ్చానన్నాడు. అయ్యో! అలాగా! అని సానుభూతి పలికారు మండలివారు. కళింగద్ తిరిగివస్తే నీకు కబురుపెడతాము. వచ్చి తీసుకువెడుదువుగాని అని చెప్పారు. సరే! అలానే చేయండి అన్నాడు, కాసేపు తర్జన భర్జన పడ్డాక మనుకొన్నాడో వద్దులేండి వాడువస్తే మీదగ్గరే బాబావారి సన్నిధిలో ఆశ్రమంలో వుండనీయండి. ఆ కబురు నా చెవిని వేయండి చాలు అన్నాడు. ఎందుకు మనస్సు మార్చుకొన్నాడో? ఊహించగలరా పాఠకమహాశయా! మనస్సు మారటానికి రెండు కారణాలు వుండివుండవచ్చు. ఒకటి టోకా చూశాక, బొంబాయిలో విన్న నీలి వార్తలు నీటిమాటలని తేలింది. ఆశ్రమంలో కళ్ళకికట్టినట్లు కన్పిస్తున్న పవిత్రత ముగ్ధుడిని చేసింది. ఇక్కడివారందరూ నిర్మల మనస్కులనిపించింది. తమ్ముడికి ఇక్కడ ఏ లోటూ రాదు అనుకొన్నాడు. ఇహ రెండవ కారణం – తమ్ముడి మనస్సు తెలిసింది. చదువుతోపాటు, ఆధ్యాత్మిక ధృక్పదం నేర్చుకొంటాడు. ఇదీ మంచిదే కదా అనుకొన్నాడు. అందుకని మనస్సుమార్చుకొని బొంబాయికి వెళ్ళిపోయాడు.

అన్న అలావెళ్ళగానే తమ్ముడు ఇలావచ్చాడు. వెంటనే బాబావారి ఆజ్ఞ మేరకి టెలిగ్రామ్ పంపారు. 'కళింగద్ వచ్చాడు. క్షేమం' అని తెలియజేశారు. కళింగద్ రాకతో టోకాలో ఆనందం వెల్లివిరిసింది. పండగ చేసుకొన్నారు. సాయంత్రం ఐదింటికి మిఠాయి పంచిపెట్టారు అందరికీ.

దీపం వున్నచోటుకే చిమటలు వస్తాయి. మరి అవి ఎందుకు వస్తాయో ఎవరైనా చెప్పగలరా? దీపానికీ, ఈ పురుగులకీ ఏదో అవినాభావ సంబంధం వుంది. ఆ బంధం ఏనాటిదో! దీపం పురుగుగా మారకపోతే ఆ అనుభూతి మనకి తెలియదు కదా! బాబావారనే దీపం దగ్గరకి కళింగద్‌లనే చెమటలులని రానీకుండా శతధా ప్రయత్నించారు. ఆ ప్రయత్నాలన్నీ వృధా అయినాయి. ఎందుకో తెలుసా? వీరి హృదయాల్లో దేదీప్యమానంగా వెలుగుతున్న దీపాలని చూడకుండా ఇవి బ్రతకలేవు. ఆ దీపాల వెలుతురు కనబడాలంటే దైవీ దీపం ముందుకు రాకనూ తప్పదు. ఇదొక సృష్టి విచిత్రం, అర్థమయీ, అర్థంకాని సృష్టి రహస్యం.

ప్రేమాశ్రయం పిల్లలకి కొత్త టైమ్‌టేబుల్ అక్టోబరు ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చింది. కొన్ని కొత్త నియమ నిబంధనలనీ విధించారు.

ఉదయం

5.30 – నిద్రలేచి, పళ్ళుకడుక్కొని స్నానాదికాలు ముగించాలి.

6.15 – అల్పాహారం, కాసేపు వ్యాహ్యాళి. ధ్యానం .

7.00 నుంచి 10.30 – ధ్యానం.

10.30 నుంచి 12.15 – స్నానం. స్నానం చేయనివాళ్ళు విశ్రాంతి తీసుకోవాలి. ధ్యానంకూడదు.

12.15 నుంచి 2.00 – భోజనం, విశ్రాంతి.

2.00 నుంచి 3.50 – ధ్యానం.

3.50 నుంచి 4.00 – నలతగా వున్నవాళ్ళు డిస్పెన్సరీకివెళ్ళి డాక్టరుకి చూపవచ్చు, డాక్టరు అవసరం లేనివాళ్ళు హాయిగా విశ్రాంతి తీసుకోవాలి.

4.00 నుంచి 5.00 – ధ్యానం.

5.00 నుంచి 6.30 – వ్యాహ్యాళికి వెళ్ళవచ్చు లేదా ఏదైనా ఆటలు ఆడుకోవచ్చు.

6.30 నుంచి 8.30 – విశ్రాంతి, ధ్యానం చేయకూడదు.

8.30 నుంచి 9.30 – భోజనం, కాసేపు బయట పచార్లు. ధ్యానం కూడదు.

9.30 – నిద్ర.

కొత్త టైమ్‌టేబుల్‌తో పాటు కొత్త నియమాలు అమలులోకి వచ్చాయి. వాటి ప్రకారం ప్రేమాశ్రమం పిల్లలు ఒకరినొకరు తాకరాదు.

బాబా సమక్షంలో ఒకరితోనొకరు మాట్లాడరాదు.

ఇతరుల వస్తువులు వాడకూడదు.

ఇతరుల గదికి వెళ్ళకూడదు.

ప్రక్కగదుల్లోకి తొంగిచూడటంకోసం తడికలకి కన్నాలు పెట్టకూడదు.

మంచినీళ్ళకి ఎవరిగ్లాసు వాళ్ళే వాడాలి.

అనుమతిలేకుండా కాంపౌండ్‌దాటి వెళ్ళకూడదు.

హాలులో పచార్లు చేయ కూడదు.

మళ్ళా చెప్పేవరకూ ఎవరూ చదవకూడదు, ఏ పుస్తకాలు తిరగేయకూడదు.

అనుమతిలేకుండా ఏమీ వ్రాయకూడదు.

స్నానాలగదిలో మూత్రవిసర్జన చేయకూడదు.

తడికల కంచెకి ఆనుకోరాదు.

పని చేస్తున్నప్పుడు తప్ప అనుమతిలేకుండా ఏదీ ముట్టుకోరాదు.

కారణంలేకుండా ఆశ్రమంలో ఏ వస్తువునీ తాకరాదు.

ఆశ్రమ పెద్దల మాటని ముఖ్యంగా బైదుల్ ఆదేశాన్ని అందరూ శిరసావహించాలి. ఏ అవసరంవచ్చినా బైదుల్‌కి చెప్పాలి. బైదుల్ లేకపోతే అతని సహాయకుడికి చెప్పాలి. క్రింద కూర్చోవాలిసివస్తే గోనుబస్తాపైనే కూర్చోవాలి. ఇది మర్చిపోకండి. ప్రతివారూ తమగదిని శుభ్రంగా వుంచుకోవాలి. ఉమ్మడం, చీదడం చేయకూడదు. చీదాల్సివస్తే బయటకి వెళ్ళాలి.

–సశేషం





# నుమాయిష్

హైదరాబాద్‌లోని నాంపల్లి దగ్గర ప్రతి ఏటా ఏర్పాటుచేసే పారిశ్రామిక ఎగ్జిబిషన్‌లో పలు ఆధ్యాత్మిక కేంద్రాల నడుమ, ఎగ్జిబిషన్ సొసైటీ వారి రేడియో స్టేషను ఎదురుగా అవతార్ మెహెర్‌బాబా స్టాలు ఏర్పాటు చేశారు.

జనవరి 6న బిలవడ్ బాబా ఆంగ్ల మాసపత్రిక ఎడిటర్ శ్రీ యం.మల్లిఖార్జునరావు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

సాయత్రం 5 నుండి రాత్రి 9.30 వరకు బాబా ప్రేమికులు శ్రీ నోరి సూర్యనారాయణ, శ్రీ పి.ఎస్.కె.శర్మ (9441835036) బాబా ఎగ్జిబిషన్ స్టాలులో వుంటారు. వీలున్నవారంతా తప్పక బాబా స్టాలును సందర్శించవల్సింది.

# బాబా జన్మదినోత్సవ వేడుకలు

## హైదరాబాద్‌లో 2012 జనవరి 24 – 27

అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవాల ముగింపు సందర్భంగా 2012 జనవరి 24 నుండి 27 వరకు హైదరాబాద్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ పి.రాజేంద్రమెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**2012 జనవరి 24** సా. 6 నుండి 8 వరకు జూబ్లిహిల్సు బాబా సెంటర్‌లో ప్రార్థనలు, భజనలు, ఆరతి, **జనవరి 25** తెల్లవారుఝామున 5 నుండి మ. 12 వరకు జూబ్లిహిల్సు బాబా సెంటర్‌లో బాబావారి ప్రార్థనలు బర్త్‌డే ప్రత్యేక వేడుకలు, తిరిగి సా. 6 నుండి 8.30 వరకు కోఠి – ఈసామియా బజార్‌లోని బాబా సెంటర్‌లో బాబా జన్మదిన వేడుకలు, **జనవరి 26** ఉ. 8 నుండి 12 వరకు రక్తదాన శిబిరం కోఠి సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా, జనవరి 27 సా. 6 నుండి 8 వరకు మల్కాజిగిరి సెంటర్‌లో, జనవరి 28–సా. 6 నుండి 8 వరకు సికింద్రాబాద్ సెంటర్‌లో బాబావారి జన్మదిన ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాజేంద్ర మెహెర్ తెలిపారు.

# రచనలు పంపండి

మెహెర్‌బాబా పత్రికలో ప్రచురణార్థం మీ రచనలు పంపవల్సింది. మీరు స్వయంగా రాయలేకపోయినా, మీరు చదివే బాబా సాహిత్యంలో అరుదైన విషయాలు తటస్థపడితే వాటిని పత్రిక పంపి తెలుగు బాబా ప్రేమికులందరితో పాలుపంచుకోవల్సింది.

# T.O.M.B.

గత ఏడాది రాసిన సంపాదకీయాంశమిది. ఈ అంశం ప్రస్తుతాంశంగా బాగుంటుందని సూచించిన కొంతమంది పాఠకులు మనవి మేరకు పునర్ముద్రిస్తున్నాం. దయచేసి పరిశీలించండి.

**ఎ**గువ మెహెరాబాద్‌కు వెళ్ళారా? బాబాని దర్శించుకున్నారా? అనడమే సబబు అంటారు.. బాబా మండలి సభ్యులు శ్రీ బాలనాటు. బాబా సమాధిని దర్శించారా? వంటి కుశల ప్రశ్న సరైంది కాదంటారాయన. నన్ను గమనించారో లేదో నేను ఎప్పుడూ ఎగువ మెహెరాబాద్‌కు వెళ్ళారా? బాబాని దర్శించుకున్నారా? ఆయన ఆశీశ్శులు అందుకున్నారా? ఇలాగే అడిగేవాడిని. నా మాటల్లోని అంతరార్థం అర్థం చేసుకునేవారో? లేదో? కానీ, నా మటుకు ఇదే కరెక్టు అని ఆయన సాధికారంగా చెప్తున్నాననేవారాయన.

బాబా ప్రేమికులందరితో అనుక్షణం బాబా మాట్లాడుతూనే వున్నారు కదా..ప్రతి చిన్న విషయం, అది ఏమైనప్పటికీ, మీ మనస్సులో బాబాని ప్రశ్నించగానే ఉత్తర క్షణంలో జవాబు దొరుకుతోంది కదా.. మీలోని భావాలకు, మాటలకు, ప్రశ్నకు, శంకలకు..వీటికీ..వాటికీ ...అన్నింటికీ అన్నివేళలా సమాధానాలు చిక్కుతున్నాయా? లేదా? అని బాలనాటు బాబా ప్రేమికులందర్నీ ఉద్దేశించి ఓ సందర్భంలో ప్రశ్నించారు.

ఎవరి ప్రశ్నలు వారివి. అవన్నీ వ్యక్తిగతం. వారి వారి హృదయాలతో బాబా నేరుగా మాట్లాడుతున్నారు. అందుకే ఆయన సమాధి దర్శించామని అనడం సరికాదంటానంటారు బాలనాటు. బాబా సజీవంగా మన శ్వాస కన్నా దగ్గరగా వున్నప్పుడు, బాబా సమాధి అనడం ఏమిటి. ఈ పదం మనకు ఒప్పదు. ఎంతో ఆలోచించాక, ఎన్నో పర్యాయ పదాలు పరిశీలించాక – **Baba's Tomb** - బాబా సమాధి – అని అనడానికి బదులు నేను **T. O .M .B** అంటే **– Timeless One Meher Baba** అని అనడమే కరెక్టు అని బాబాతో ముచ్చటించి నిర్ధారించానన్నారు. ఇంగ్లీషులో వున్న T O M B పదంలో మనకు చివరి రెండు మాటలు – **M B** – మెహెర్‌బాబా అని మనకు తెలుసు. ఇకపోతే ముందున్న రెండు మాటలు **T O** అంటే Timeless One అని నిర్ధారించుకున్నాను. అదే కదా సమాధి లోపల తెల్లపాలరాయిపై కూడా రాసింది. **Eternal Beloved..** అని రాశారు. ఆ మాటలకు సమానార్ధం **Timeless One** అనే కదా అని బాబాని అడిగాను. ఇది నీ చమత్కారం కదా అని బాబాని అడిగితే, బాబా కూడా నవ్వుతూ ఔనన్నారు. ఈ విషయాలను బాబాతో తాను జరిపిన సంభాషణను బాలనాటు రాసిన ఒక చిన్న గ్రంథంలో ఉటంకించారు.

**ఈ మాటల్లో ఎంతో అర్థం వుంది కదా? ఇంతకాలం మనం బాబా సమాధికి వెళ్ళాం..వెళ్తున్నాం..అంటున్నాం.. ఇకపై బాలనాటు గారితో ఏకీభవిస్తే ..ఆ మాటల్ని నేటితో నిషిద్ధాక్షరాలు చేద్దాం...**





# డాక్టర్ సి.ఇ.లక్ష్మీనారాయణ



డా. లక్ష్మీనారాయణ హైదరాబాద్‌లో పేరెన్నికగన్న ఒక ప్రముఖ ఇ.ఎన్.టి వైద్యునిగా స్థానికులందరికీ బాగా పరిచయం. **(మెహెర్ హెల్త్ కేర్, 135, అయోధ్య నగర్, కాప్రా రోడ్, హై.బాద్)** బాబా ప్రేమికులలో చాలామంది ఆయన్ని ఎ.యస్.జగన్నాధ్ గారికి సమీప బంధువుగా గుర్తుపడతారు. అంతేకాదు, ప్రతి సంవత్సరం మెహెరాబాద్‌లో జరిగే అవతారుని అమరతిథి వేడుకల్లో న్యూసైట్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక వైద్య శిబిరం – డిస్పెన్సరీలో మెడికల్ వాలంటీర్‌గా పలువురు బాబా ప్రేమికులకు ఆయన పరిచయముంటుంది.

గత 16 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా డా. లక్ష్మీనారాయణ న్యూసైట్‌లోని మెడికల్ డిస్పెన్సరీలో తన సేవలు అందజేస్తున్నారు. అలాగే, డా. లక్ష్మీనారాయణ గురించి చెప్పుకునే ముందర మరో ముఖ్య విషయం కూడా గుర్తుచేసుకోవాలి. అదేమంటే, గత ఏడాది 2011 జనవరిలో మెహెరాబాద్‌లో అవతారుని అమరతిథి కార్యక్రమాలకు హాజరయి. ఫిబ్రవరి 2న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో షోలాపూర్ – ఉమర్‌గాం గ్రామాల నడుమ జరిగిన ఘోర కారు ప్రమాదంలో బాబా ప్రేమికులు శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి అక్కడికక్కడే తుదిశ్వాస విడిచారు. కాగా ఈ కారులో వెనుక సీట్లో యంబిజి శాస్త్రి గారి పెద్ద కుమారుడు శ్రీ ప్రసాద్‌తో పాటు డా. లక్ష్మీనారాయణ కూడా వున్నారు. ఆ సమయంలో డా. యం. కైలాస్ (యంబిజి గారి రెండవ కుమారుడు) డ్రైవింగ్ సీటులో వున్నాడు. అతని ప్రక్కనే ముందు సీట్లో శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి కూర్చొన్నారు.

2011 ఫిబ్రవరి 2న, హైదరాబాద్ నుండి సుమారు 250 కి.మీ. దూరంలో జాతీయ రహదారికి ఒక ప్రక్కగా గల ఉమర్‌గాం గ్రామ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారు ఆగివున్న ఒక లారీని ఢీ కొనడంతో–కారులో వున్న అందరికీ తీవ్ర గాయాలు తగిలాయి.

ఐతే, డా. లక్ష్మీనారాయణ శరీరంపై చిన్నపాటి దెబ్బకూడా తగలలేదని, మీదు మిక్కిలి, ఆ ప్రమాదం జరిగాక జరిగే అనేక ప్రశ్నల పరంపరలకు, అధికార విచారణలకు తాను సహకరించానని డా. లక్ష్మీనారాయణ చెప్పారు.

ఆ రోజు ప్రమాదంలో గాయాలయిన వారిని దగ్గర్లోని ఆసుపత్రికి పంపే ఏర్పాట్లు కూడా తాను స్వయంగా పర్యవేక్షించానని డా. లక్ష్మీనారాయణ చెప్పారు. ఆ కార్యక్రమమంతా సక్రమంగా జరిగేందుకు, సహకరించేందుకై అవతార్ మెహెర్‌బాబా నన్ను రక్షించారేమోనని తనకిప్పుడు అనిపిస్తోందని ఆయన అంటారు. అవతారుని లీలలు అందరికీ అవగతం కావు కదా..

ఈ సంఘటనలకంటే చాలాకాలం మునుపే అంటే 2010 సెప్టెంబరు 29న డాక్టర్ లక్ష్మీనారాయణ తాను బాబా ప్రేమికుడైన వైనాన్ని వివరిస్తూ ఒక సుదీర్ఘ లేఖ మాకు పంపారు. ఇంతకాలం స్థలాభావం వల్ల ప్రచురించలేకపోయాం. ఐతే నేడు ఆ వివరాలన్నీ వారి మాటల్లోనే పరిశీలించండి...స్పందించండి...**ఎడిటర్**..

నేను మద్రాసు మెడికల్ కాలేజీలో (1965 – 70) యం.బి.బి.యస్. పూర్తిచేసి మద్రాసులోనే సూమారు 15 సంవత్సరాలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేశాను. 'మా పెదనాయన శ్రీ ఎ.యస్. జగన్నాథ్ – రుక్మిణమ్మల దగ్గర తొలిసారిగా బాబా నామం వినే భాగ్యం నాకు కల్గింది'. ఆ దరిమిలా నా భార్య కూడా బాబా నామం నిత్యం జపిస్తూ, ఆ రోజుల్లోనే ఆమె బాబా నామం ఒక పుస్తకంలో జైబాబా – జైబాబా అని రాస్తూ వుండేది. నాకు చిన్నతనం నుండీ దైవభక్తి మెండుగానే వుండింది. కానీ బాబాలంటే నమ్మకం లేదు. ముఖ్యంగా నేను అమితంగా ప్రేమించే నా తండ్రి మరణించగానే (1983) నేను తట్టుకోలేక, త్రాగుడుకు బానిసయ్యాను. రాత్రయ్యేసరికి పూటుగా త్రాగి ఇంటికి వచ్చేవాడిని. ఆ మైకంలో ఒక రోజున నా భార్య రాస్తున్న బాబా నామం పుస్తకాన్ని కోపంతో చింపివేసి దూరంగా గిరవాటేశాను. బాబావారి ఫోటోను కూడా చింపివేసాను. అలాంటివాడిని ఈ రోజు అవతారునికే సంపూర్ణంగా అంకితమవడం పట్ల నాకే ఆశ్చర్యమేస్తుంటుంది.

ఆ దరిమిలా, త్రాగుడు నుండి బయటపడేందుకు అయ్యప్పస్వామి మాల సుమారు 9 సంవత్సరాలు ధరించాను. పదవసారి వెళ్ళేందుకు సిద్దమవుతుంటే మా అమ్మాయి గర్భవతి అని శబరిమలకు వెళ్ళరాదని గురుస్వామి అభ్యంతరం చెప్పారు. శబరిమలకు వెళ్ళలేక పోయానన్న బాధతో ఆ సంవత్సరం అమరతిథికి (1995) మా పెదనాయన గారి కుటుంబంతో కలిసి మెహెరాబాద్‌కు రెండ్రోజులు ముందుగా ప్రయాణమయ్యాను.

మా రైలు ప్రయాణం పొడుగునా మెహెర్‌బాబా గురించి జగన్నాథ్ దంపతులు అనేక సంగతులు చెప్పారు. బాబా గురించి వారు చెప్పిన మాటలు నా హృదయాలకు తాకాయి. బాబా సమాధి దర్శనం కోసం తహతహలాడాను. 1995 జనవరి 25న





తొలిసారిగా మెహెరాబాద్‌లో బాబా సమాధి దర్శించుకున్నాను. ఆ రోజున నేను బాబా సమాధి లోపల నిల్చొని వుండగా, ఒక పాశ్చాత్య బాబా ప్రేమికురాలు బాబా సమాధిపై తన శిరస్సు ఆనించి అలాగే చాలాసేపు వుండి ప్రార్థించడం చూసి, నేను కూడా నా వంతు వచ్చినప్పుడు, నా తలను బాబా సమాధికి ఆనించి **బాబా – బాబా** అనుకుంటూ చాలాసేపు అలాగే వున్నాను. ఆ సమయంలో నా మనస్సులో మరో ఆలోచన ఏమీ రాలేదని నాకు బాగా గుర్తు. ఐతే, ఒక మధురమైన సువాసనలు నా నాసికాలకు తాకింది. ఆ సువాసన మరువరానిది. గతంలో నేను ఎన్నో విదేశీ సెంట్లు – అత్తర్లు వాడాను. ఈ సువాసన వాటిని పోలి లేదు. ఈ సువాసనలు నాకు క్రొత్తగా వున్నాయి. నేను ఆ మత్తులోనే బాబా సమాధిపై నా తలవుంచి చాలాసేపు ఉండిపోయాను. నన్నెవరూ డిస్టర్బ్ చేయలేదు. ఎన్నో సంవత్సరాలుగా నేను వెదుకుతున్న భగవంతుని దర్శనం లభించిందన్న భావన నాలో కల్గింది. మెహెర్‌బాబానే నా తండ్రి, దైవం – సమస్తం అనే భావన ఆ క్షణంలోనే నాలో కల్గింది.

ఆ తర్వాత సమాధి బయటకు వచ్చాను. బాబా సమాధి దగ్గర్లోనే వున్న 'బాబా గది' దగ్గర–మండలి సభ్యుడు ఏరుచ్–తన చుట్టూతా వున్న బాబా ప్రేమికులతో మాట్లాడుతున్నట్లుగా కనిపించాడు. ఆయన్ని చూసి, నన్ను నేనుగా ఆయనికి పరిచయం చేసుకున్నాను. ఆ సమయంలో ఏరుచ్ నాకు గట్టి ఆలింగనం ఇచ్చారు. అప్పటిదాకా నాలో అణిగివున్న తెలియని ఏదో ఆవేశం కట్టలు తెంచుకుంది. వెక్కి వెక్కి ఏడ్చేశాను. ఏరుచ్ నన్ను ఓదార్చుతూ–నా వీపు తడుతూ **Don't worry Doctor. BABA is with you. BABA is in you** ..బాబా నీతో ఉన్నారు, నీలోనే ఉన్నారు అంటూ నన్ను ఓదార్చారు. సమాధిలో నాకు వచ్చిన ఆ సువాసనలు గురించి ఏరుచ్‌తో ప్రస్తావించాను. ఆయన నవ్వుతూ బాబా తన ప్రేమికులకు ఆలింగనం ఇచ్చేటప్పుడు ఆయన శరీరం నుండి వచ్చే సువాసనలవి. ఆ వాసనలు నీకు ఆయన రుచి చూపించారు. నీవు చాలా అదృష్టవంతుడవని నాతో ఏరుచ్ కరచాలనం చేశారు.

ఆనాటి నుండీ నాకు నేనుగా అవతార్ మెహెర్‌బాబాకు సర్వార్పణ అయ్యాను. క్రమేణా మా ఇంట్లో వున్న పలు దేవతా విగ్రహాలు అన్నింటినీ స్థానిక దేవాలయ పూజారికి అప్పజెప్పేశాను. ఇప్పుడు మా ఇంట్లో – క్లినిక్‌లో కూడా అంతటా అవతారుని చిత్రపటాలే. ఆయన మీ తండ్రి గారి ఫొటోనా? అని తెలియని వారెవరైనా అడిగితే అవును – నా తల్లీ – తండ్రీ – దైవం – అన్నీ అవతార్ మెహెర్‌బానే అని చెబుతుంటాను. బాబా సేవలో–ఆయన నామస్మరణలో గడపాలన్నదే నా జీవితాశయం–లక్ష్యం అని డా. లక్ష్మీనారాయణ తన 'స్వగతం' ముగించారు.

**డా. లక్ష్మీనారాయణ (099491 91244)** ఈ సంవత్సరం కూడా 2012 జనవరి 30 – ఫిబ్రవరి 1 వరకు మెహెరాబాద్‌లో నిర్వహించే 43వ అవతార్ మెహెర్‌బాబా అమరతిథి వేడుకలకు హాజరవుతున్నారు. న్యూసైట్‌లో వుండే మెడికల్ డిస్పెన్సరీలో మెడికల్ వాలంటీర్‌గా సేవలందించే డా. సి.ఇ.లక్ష్మీనారాయణను వీలయితే మీరూ కలిసే ప్రయత్నం చేయండి!!

**జైబాబా**

# జమా ఖర్చులు

**2011-జనవరి నుండి 2011 డిశంబరు వరకూ**

| జమలు | | ఖర్చులు | |
|---|---|---|---|
| 1. వార్షిక సభ్యత్వం | 32,657.00 | ప్రింటింగ్ చార్జి | 70560.00 |
| 2. డొనేషన్లు | 8,000.00 | డిటిపి చార్జీ | 4400.00 |
| | --------------- | కవర్లు- 25000 | 7500.00 |
| | 40,657.00 | పోస్టల్ స్టాంపులు | 4500.00 |
| 3. లోటు | 47,003.00 | మెహెరాబాద్ స్టాలు | 700.00 |
| | ------------- | మొత్తం ఖర్చు | **87,660.00** |
| | **87,600.00** | | |
| **లోటు** | **47,003.00** | | |

**జమలు:** వార్షిక సభ్యత్వం రూపేణా కొందరు రు. 100/- మరికొందరు రు.200/- పంపినారు. 2011 జనవరి నుండి డిశంబరు2011 దాకా మొత్తం వార్షిక సభ్యత్వం పంపినవారు 325 మంది. ముట్టిన నగదు రు.32,657/-.

కాగా మాస పత్రికకు డొనేషన్లు రూపంలో 8,000/-. పంపినారు. జమలు మొత్తం రూ. 40,657/- అందినాయి. భారీ లోటు బడ్జెట్- రూ. **44,643**/-.

**ఖర్చు:** 2011 జనవరి, ఫిబ్రవరి, నెలలో 1300 కాపీలు చొప్పున ప్రచురించడమైంది. 2011 మార్చి నుండి అక్టోబరు వరకూ 1200 కాపీలు ప్రచురించడమైంది. నవంబరు, డిశంబరులలో 1250 ప్రతులు ముద్రణ ఆర్డరు ఇవ్వడమైంది. ప్రతి 1000 సంచికలకు రూ 4800/- రూపాయలు చొప్పున ప్రతి అదనపు 100 పత్రులకు రు.480/- చెల్లించడమైంది. ఆ మాదిరిగా 2011 జనవరి, ఫిబ్రవరి, నెలలకు 1300 కాపీలకు రు.6240/- చొప్పున రెండు నెలలకు రు.12,480/- చెల్లించడమైంది. ఆ తదుపరి మార్చి నుండి అక్టోబరు దాకా 8 నెలకు రు.5760/- చొప్పున 8 నెలలకు రు.46,080/- చెల్లించడమైంది. నవంబరు, డిశంబరులలో 1250 ప్రతులకు గాను రు. 12,000/- చెల్లించడమైంది. మొత్తం ప్రింటింగ్ చార్జీలకై రు.70,560/- చెల్లించడమైంది.హైదరాబాద్‌లోని శ్రీ సాయి శ్రీనివాస ప్రింటర్స్, ఖైరతాబాద్ ఫోన్:040-23392566 వారు పత్రిక ప్రారంభపు సంచిక నుండి నేటి





వరకూ ప్రతినెలా ప్రింట్‌చేసి అందజేస్తున్నారు. కాగా, మొత్తం **ఖర్చు** రూ.87,660/-, జమలు రూ.40,657/-. కాగా, ఈ ఏడాది భారీ లోటుగా రూ.47,003/- నమోదయింది.

**జీవిత సభ్యులు**

1. 2011 ఏడాది మొత్తం జీవిత సభ్యత్వం రు. 1000/- చొప్పున 37 మంది. రూ.500/- చొప్పున 34 మంది జీవిత సభ్యత్వం చెల్లించారు.

2. జీవిత సభ్యులు చెల్లించిన మొత్తాన్ని నేరుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, **(ఐ.ఓ.బి)** సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్‌లో ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో జమ చేయబడుతోంది.

అకౌంట్ నెం. **SB-SLVRI ACCOUNT NUMBER : 29152**

3. బ్యాంకు డిపాజిట్‌లపై వచ్చే వడ్డీని సయితం నేటివరకూ పత్రికా ఖర్చులలో వినియోగించలేదని మనవి. జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలన్నీ ఎప్పటికప్పుడు ప్రతి నెలా మెహెర్‌బాబా సంచికలో ప్రచురిస్తూ సంబంధితులందరికీ తగిన సమాచారం అందజేస్తున్నాము.

**బ్యాంకు ఖాతాలలో జమ అయిన నగదు- వడ్డీలతో కల్పి వివరాలు (12.01.2011 నుండి 13.1.2012 దాకా)**

**1. పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్**

అకౌంట్ నెం.13832, ఎర్రమంజిల్ పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్‌లో 23.1.2006 నందు **రూ.3,00,000/-**

కాగా ఈ డిపాజిట్‌పై ప్రతి నెలా రూ. 2000/- వడ్డీ వస్తుండగా దానిని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ పథకం అకౌంట్ నెం.682894లో జమ చేయబడుతున్నది. 23.1.2006 నుండి 31.12.2011 వరకు మొత్తం వడ్డీ రూపంలో జమయినది. **రూ.1,51,082/-**

**ఈ డిపాజిట్లు 17.1.2012 నాటికి మెచ్యూరవుతాయి.**

**2. డొనేషన్స్ రూపంలో** శ్రీమతి ఎమ్.శారద, యాప్రాల్ యిచ్చిన విరాళం రూ. 10,000/- మరియు జీవిత సభ్యులు పంపిన నగదు రూ.10,000/- తో జతచేసి మొత్తం **రూ. 20,000/-**
ఎస్.బి.హెచ్, యం.సి.హెచ్. బ్రాంచ్, టాంక్‌బండ్ రోడ్, ఎఫ్.డి.నెం.675994 నందు 33 నెలలకు గాను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమైంది.

**ఈ డిపాజిట్లు 2.1.2012 నాటికి మెచ్యూరయి రూ. 27,506/-లభించింది.**

**3. మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్** అకౌంట్ నెం. 8062844 బొలారం పోస్టాఫీస్‌లో 04.12.2009 నాడు డిపాజిట్ చేసినది. **రూ.3,66,000/-**

కాగా, ఈ డిపాజిట్‌పై ప్రతి నెలా రూ. 2,600/- వడ్డీ వస్తుండగా దానిని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ పథకం అకౌంట్‌లో జనవరి 2010 నుండి జమ చేయబడుతున్నది.

ఏ) **పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లు** రెండింటిలో అకౌంట్ నెం. 13832, ఎర్రమంజిల్ పోస్టాఫీస్‌లో 23.1.2006 ప్రారంభించిన పద్దు 17.1.2012 నాటికి మెచ్యూరయి సుమారు రు. 4.50 లక్షలు లభించనుంది.

బి) జీవిత సభ్యులు చెల్లించిన మొత్తాన్ని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, **(ఐ.ఓ.బి)** సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్‌లో ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం అకౌంట్ నెం. **SB-SLVRI ACCOUNT NUMBER : 29152** నందు మొత్తం రూ. 1.40 లక్షలు జమ యింది. సి) అలాగే, ప్రక్క పేజీలో చూపినట్లు ఎస్.బి.హెచ్, టాంక్‌బండ్ రోడ్, ఎఫ్.డి.నెం.675994 నందు 33 నెలలకు గాను ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్‌కాగా **రూ. 27,506/-** లభించింది.

పైన పేర్కొన్న ఏ, బి, సి లలో వచ్చిన నగదు మొత్తాన్ని ఏదేని జాతీయ బ్యాంకు, పోస్టాఫీసు యం.ఐ.యస్. ఖాతాలో జమ చేయాలని ప్రతిపాదించడమైంది.

2011 జనవరి నెలలో ప్రచురించిన నమే భక్త ప్రణశ్యతి గ్రంథం మొత్తం అమ్మకాలు ద్వారా రు. 90,000 లభించింది. 1000 ప్రతుల పుస్తక ప్రచురణకయిన ఖర్చు శ్రీమతి మల్లాది శారద ఇచ్చినారు. కాగా ఈ పుస్తకంపై వచ్చిన ఆదాయం మొత్తం మెహెర్‌బాబా పత్రిక నిర్వహణకై అమె అందజేస్తున్నట్లు ప్రకటించారు. కాగా 17.3.2011 వరకూ వసూలయిన 60,000 రూపాయలను తిరుమలగిరి, సికింద్రాబాద్ పోస్టాఫీసులో యం.ఐ.యస్ పథకంలో ఫిక్స్‌డ్ చేయడమైంది. కాగా, మిగిలిన రూ. 30,000 తిరిగి అదే పోస్టాఫీసు పొదుపు పథకాలలో జమచేయాలని నిర్ణయించడమైంది.

## మరో రెండు ముఖ్య విషయాలు

జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలు ప్రతినెలా పత్రికలో ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్నాం. జీవిత సభ్యులు చెల్లించిన మొత్తాన్ని నేరుగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, **(ఐ.ఓ.బి)** సైనిక్‌పురి బ్రాంచ్, సికింద్రాబాద్‌లో ఫ్లెక్సీ- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో జమ చేయబడుతోంది. బ్యాంకు డిపాజిట్‌లపై వచ్చే వడ్డీని సయితం గత 10 సంవత్సరాలలో ఏ రోజూ పత్రికా ఖర్చులలో వినియోగించ లేదు.

పత్రిక ప్రారంభించి పది సంవత్సరాలు దాటుతోంది. ప్రతి ఏడాది కూడా సుమారు 50 వేల రూపాయల పైబడి లోటు వస్తోంది. ఈ లోటు బడ్జెట్‌ను **శ్రీ దశిక మెహెర్‌బాబా, యుఎస్ఏ అందజేస్తున్నారు. ఏది ఏమైనా ప్రతి ఏడాది ఈ మాదిరి లోటు బడ్జెట్ రావడం** మంచి పరిణామం కాదని పెద్దలందరూ ఒప్పుకుంటారు. 2010 ఏప్రిల్‌లో శ్రీ మెహెర్‌బాబా దశిక రూ. 75,565-00 పంపినారు.

మెహెర్‌బాబా పత్రికా నిర్వహణకు సుమారు రూ. 20 లక్షలు డిపాజిట్లు అవసరమౌతాయి. ఆ లక్ష్యం చేరేవరకూ జీవిత సభ్యుల చెల్లింపులపై వచ్చే వడ్డీని అసలుకే జమ చేస్తూండాలని, త్వరలో ఆ లక్ష్యం చేరగలమని పాఠకులందరి పక్షాన ఆశిస్తున్నాం.





# తొలిసారిగా మానవజన్మ

**ఏ.యస్.జగన్నాథ్,** హైదరాబాద్

ఒక రోజున మెహెరాబాద్‌లో బాబా భావూతో ...హిజ్రాల గురించి ఇలా వివరించారు. మీరెప్పుడైనా చూశారా-హిజ్రాల ముఖకవికలు జంతువులను పోలి వుంటాయని అన్నారు. జంతుజాతి నుండి తొలిసారిగా మానవజన్మ ఎత్తారు కాబట్టి వారి ముఖాలు జంతుజాతిని పోలివుంటాయన్నారు. వారి జంతుజన్మతో బంధం తెగిపోయినా వాటి సంస్కారాల నుండి పూర్తిగా బయటపడక పోవడం వల్ల వారలా కనిపిస్తారని బాబా వెల్లడించారు.

మీరు కనుక జాగ్రత్తగా పరిశీలిస్తే, తొలినాళ్ళలో వారి ముఖం, వారి అలవాట్లు, నడవడి ఇతరత్రా అన్నీ జంతువులను పోలి వుంటాయి. క్రమేణా మానవులతో కలిసిమెలిసి తిరుగుతుండటంతో మానవ సంస్కారాలు క్రమేపీ అలవడతాయి. ఆ తర్వాత జన్మలో కూడా వారు హిజ్రాలుగానే జన్మిస్తారు. కానీ వారి జంతుజన్మకు సంబంధించిన సంస్కారాలు కొంత మేర తగ్గి, వారి ఆహారపు అలవాట్లు, నిత్యజీవన నడవడిలో మానవులను పోలికలకు దగ్గరవుతారు. ఇలా కాలక్రమంలో అనేక జన్మల తర్వాత పూర్తిస్థాయి మానవ లక్షణాలతో కనపడతారని బాబా స్పష్టం చేశారు.

వీరిని మీరు బాగా గమనిస్తే, వారి మనస్సు వారి అదుపులో వుండదు. వారిని ఎవరైనా అనుమానిస్తే, లేదా ఇబ్బంది కల్గిస్తే ఓ జంతువు మాదిరి వెంటనే ఏదైనా అపకారం తలపెడతారు. ఏనుగు, గుర్రం లాంటి జంతువులను ప్రేమించి, మచ్చిక చేసుకుంటే అవి మీ మాటలను ఆలకిస్తాయి. అదే మీరు గద్దించి, వాటికి కోపం తెప్పిస్తే మీపై అవి ఎదురు దాడి చేయగలవు. హిజ్రాలు కూడా దాదాపుగా అంతేనని బాబా వివరించారు. కాబట్టి వారిని రెచ్చగొట్టేలాగా ప్రవర్తించవద్దని బాబా హెచ్చరించారు.

బాబా ఇంకా ఇలా తెలియజేశారు-ఏమంటే -ఏదైన జంతువు తన దగ్గరకి వచ్చినప్పుడు, వాటిని నేను ఆశీర్వదిస్తుంటాను. అలాంటి జంతువులు వాటి మరుజన్మలో మానవ జన్మలో హిజ్రాలుగా జన్మించే అవకాశం వుంది. ఆ దరిమిలా సంపూర్ణ మానవునిగా పరిణామం చెందుతాయి. ఒకసారి హిజ్రాలుగా జన్మించాక, మానవునిగా పరిణామం చెందడానికి ఎన్ని జన్మలు ఎత్తవల్సి వుంటుందన్న ప్రశ్నకు జవాబుగా, వారు ప్రోగుచేసుకునే మానవ సంస్కారాలపై ఆధారపడి వుంటుందని బాబా జవాబిచ్చారు. బాబా మండలి సభ్యుడైన భావూజీని పిలిచి ఈ విషయాలను జాగ్రత్తగా నోట్ చేసుకోమని చెప్పగా - ఆనాడు భావూజీ భావితరాలకోసం రాసుకున్నారని భావూజీ కుమార్తె షీలా కల్చూరీ గ్రంథం చేసిన **GROWING UP WITH GOD**.. P. 573 ఈ విషయాలను పొందుపరిచారు.

# వీరందరికో ఆదర్శం

మెహెర్‌బాబా మాస పత్రిక రాష్ట్రంలో గల 23 జిల్లాలోని **ZGLS** గ్రంధాలయాలకు ప్రతి నెలా స్థానిక పాఠకుల సౌలభ్యం కోసం పంపుతున్నాం. అలాగే, దక్షిణాదిన గల బెంగళూరు, చెన్నై, తిరువనంతపురం, పాండిచ్చేరి రాష్ట్ర గ్రంధాలయాలకు మెహెర్‌బాబా పత్రిక క్రమం తప్పక గత నాలుగైదేళ్ళుగా పంపుతున్నాం. మీరొకమారు ఆయా గ్రంధాలయాలకు వెళ్ళితే, స్థానిక గ్రంథపాలకులతో బాబా పుస్తకం గురించి వాకబు చేయగలరు. **హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ బి.క్రిష్ణయ్య, రిటైర్డ్ సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,** రాష్ట్రంలోని గ్రంధాలయాలతోపాటు, మరో ఒకరిద్దరి నూతన ప్రేమికలకు, అంతా కలిపి ఓ 30 మందికి ప్రతి ఏటా వార్షిక సభ్యత్వం పంపుతున్నారు. అలాగే, డా. చంద్రమాల, హైదరాబాద్, శ్రీమతి కె. విజయలక్ష్మి, సత్తెనపల్లి, రూ. 6,000/- **ఈ ఏడాది విరాళాలు అందజేశారు.** ప్రస్తుతానికి ఇంతేకానీ- **ఈ జాబితాలో మీరూ చేరాలని మా ఆకాంక్ష. పత్రిక ఆర్థిక పరిపుష్టికి వీరెందరికో ఆదర్శం కదా!**

# శీతల చరణం



శీతల చరణం- కోమల చరణం
మధుర చరణం- మెహెరు చరణం ॥శీ॥

మెహెరు చరణం పరమ శరణం
పాప హరణం - భవ తరణం ॥శీ॥

చరణ స్మరణం - జ్ఞాన స్పురణం
మాయా మరణం - జాగరణం ॥శీ॥

**- శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి**









# నివాళి

మా తల్లిగారు శ్రీమతి సుశీలాకృష్ణ (1999 జనవరి 4) - అలాగే ఆమెకు తమ్ముడు, మా మేనమామ మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు, శ్రీ దశిక ప్రసాదరావు (2004 జనవరి 23) బాబాలో ఐక్యమయ్యారు. వారిని 2012 జనవరి సంచిక ద్వారా స్మరించుకుంటున్నాం.

మా తల్లి- సుశీలా కృష్ణ స్వీయ రచనలో వెలువడిన చక్కని పాట **"నిన్ను మరచి ఉండ లేనయ్యా"** అని అవతారుడిని ఆమె స్మరిస్తూ ఆలాపించే కీర్తనను, ఆమెను స్మరించుకుంటూ ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించగలరు. **- ఎడిటర్**

**భూలే బిసరే గీత్**

## "నిన్ను మరచి ఉండ లేనయ్యా"

నిన్ను మరచి ఉండ లేనయా,
పింపలవాసా, నిన్ను మరచి ఉండలేనయా,
నిన్ను మరచి ఉండలేను, కన్న తండ్రివగుటచేసి,
ఎన్న బోకు చేసిన నేరములను,
షిరీను కుమార మెహెరు బాబా ॥నిన్ను॥

సర్వమునకు కర్త నీవె,
సర్వమునకు భోక్త నీవె,
సర్వమునకు ఆర్త నీవు,
పరమ పురుష మెహెరు బాబా... ॥ నిన్ను॥

పూనా వాస మెహెరు బాబ,
నీవె నీడ మాకు బాబా,
కావుమయ్యా శరణు, శరణు, దేవ, దేవ.
మెహెరు బాబా... ॥ నిన్ను॥

(గత సంచిక తరువాయి)

# బాటసారులు

ఆలీషా కూడా అనేకమైన చిన్నచిన్న విషయాల్లో పేచీ పెట్టడంవల్ల అతనితో ఇంక పనిచేయడం కష్టం అయినందు వలన జూలై నెలాఖరుకి అతనిని అహమ్మదునగర్‌కి పంపించేసేరు. ఆలీషా వెళ్ళిపోవడంతో సతారా ఆశ్రమ చరిత్ర సమాప్తం అయింది.

**అయిదవ అధ్యాయము -సాక్షి భూతులు**

ఈ అధ్యాయములో వ్రాయబడిన విషయములు ఈ 'బాటసారులు' గ్రంధము నుండి, తదనుబంధము నుండి సేకరింపబడినవే. ఎందుచేతనగా ఈ వింత దృష్టాంతములు బాబా భక్తులకు శిష్యులకు అమూల్యములని నేను నమ్ముచున్నాను. ఈ క్రింది వ్రాసే సంక్షిప్తములగు భాగములు చదివేటప్పుడు బాబా మస్తుల కొరకు వెదకుటకు బయలుదేరి పర్యటించినప్పుడు, ఎల్లప్పుడును చాలావరకు అజ్ఞాతమున తిరిగి యుండిరి. ఒక మస్తు బాబా యొక్క ఆధ్యాత్మికోన్నతి గురించి నిదర్శనము చూపుచున్నాడంటే బాబా ఎవరో తెలిసికొనుటకు బాహ్యాధారములేమియు లేకుండానే తరచుగా అట్లుచేయును. చట్టిబాబా వంటి సాధుపురుషులు నోటి నుంచి వచ్చిన మాటలు - బాబా ఎవరో బాహ్యంగా తెలిసి చెప్పిన మాటలే, కాని ఈ పురుషులు పైనించి గుర్తించడానికి ఆనవాళ్ళు తెలియనివారివలెనే బాబాతో వారికున్న సాంగత్యము, సంబంధంమాట అటుంచి వ్యక్తిగతంగా మస్తులనీ సాధువులనీ ప్రఖ్యాతిగన్నవారే. ఈ కారణంచేత వారుచెప్పే మాటలకు విలువ ఉందని నానమ్మకం.

**అఘోరి బాబా:** బాబా కేసి చూపుతూ కాకాతో 'ఏంజరుగుతుందో చూస్తూండు ఆరవ భూమికలోని ఎప్పుడో ఒక రోజున బాబా అసలు ఎవరో నీకే తెలుస్తుంది.' సిమ్లా యందలి మస్తు అన్నాడు. **1946, ఆగస్టు.**

# ముగింపు

**ఇంతటితో ఈ శీర్షిక ముగిసింది. బాబా ప్రేమికులు శ్రీ నిట్ట భీమశంకరమ్ గారు అనువదించిన బాటసారులు గ్రంధాన్ని (ప్రథమ భాగం) 1966 ఫిబ్రవరి 25న, అవతార్ మెహెర్‌బాబా 72 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ది మెహెర్ విహార్ ట్రస్టు, హైదరాబాద్ తరపున శ్రీ స్వామీ సత్యప్రకాశ్ ఉదాసిన్ ప్రచురించారు. సుమారు 6 దశాబ్దాల క్రితం ప్రచురించిన ఈ అమూల్య గ్రంధం నేడు మార్కెట్‌లో అలభ్యంగా ఉండటంతోనూ, అలాగే గ్రంథంలోని పేజీలు ముట్టుకుంటే చిరిగిపోయేలాగా ఉండటంతో ఈ గ్రంధం భావితరాలవారికి అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో 2005 మార్చి నుండి ధారావాహిక సీరియల్‌గా ప్రచురించి తెలుగు మెహెర్‌బాబా పాఠకులకు అందించే ప్రయత్నం చేశాం. ఇంతటితో ఈ గ్రంధ పునర్ముద్రణ పూర్తయ్యింది. కావున ఈ శీర్షిక ఈ సంచికతో ముగిసిందని గమనించాలి. వచ్చే సంచికలో ఏదేని పురాతన అలభ్యంగా వున్న అపురూప గ్రంధం మీ దృష్టిలో ఏమైనా ఉంటే తప్పక పరిశీలనార్థం మాకు 2-2-2012 లోగా తెలియజేయగలరు.**





# గోదావరిఖని

తన్నీరు కైలాసం గారి కుమార్తె కుమారి రాజ్యలక్ష్మి 24.12.2011 శనివారం రాత్రి 9.30 ని.ల ప్రాంతంలో బాబాస్మరణతో ఐక్యమయ్యారు. 04.01.2012 న బాబా నామ కీర్తన కార్యక్రమం ఏర్పాటుచేశారని స్థానిక సెంటర్ అధ్యక్షులు శ్రీ రామోహన్‌రావ్ గోదారిఖని, ఒక ప్రకటనలో తెలిపారు.

# చైతన్యపురి

బాబా జన్మదినోత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లోని చైతన్యపురిలో జనవరి 18న శ్రీమతి ఎ.సరోజిని గారింట్లో బాబా సత్సంగ్ కార్యక్రమం సా.5 నుంచి 8 వరకు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సా 5 నుంచి 7 వరకు బ్రహ్మాండమైన నగర సంకీర్తన మెహెరుని చిత్రపటంతో మహత్తరంగా, చాలా పెద్దఎత్తున ఏర్పాటుచేశారు. బాబా చిత్రపటాలుంచిన ఒంటెలు ఈ నగర సంకీర్తనలో ముందుండి ఆకర్షణీయంగా ఉన్నాయని బాబా ప్రేమికులు తెలియజేశారు.

# గోపాలపురం

అవతార్ మెహెర్‌బాబా తన రెండవ ఆంధ్రా పర్యటనలో 26.02.1954 ప. గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలము 'గోపాలపురం' విచ్చేసి వేలాది ప్రేమికులకు ప్రజాదర్శనం ఇచ్చారు. బాబా పాద స్పర్శచేత పునీతమైన ఈ గ్రామంలో క్రొత్తగా బాబా సెంటర్ భవన నిర్మాణం చేపట్టడమైంది. నిర్మాణం 26.02.2012 కల్లా పూర్తిచేసి, ప్రారంభోత్సవం జరుపుకోవాలని తలపెట్టినట్లు ఆధ్యక్షులు శ్రీ మలకలపల్లి రమణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. కాగా, ఈ నిర్మాణం చురుకుగా సాగేందుకు బాబా ప్రేమికులు తగిన విరాళములు పంపి సహకరించవలిసిందిగా ఆయన కోరారు. ఆన్‌లైన్‌లో విరాళములు పంపుటకు BANK OF INDIA, DUBACHERLA BRANCH, A/C NO: 866810100003076. (I.S.S CODE BKID - 0008668) కు పంపగలరు.

మరిన్ని వివరాలకు- మలకలపల్లి రమణయ్య, **అధ్యక్షులు**, అవతార్ మెహెర్‌బాబా కేంద్రం, గోపాలపురం, మారేళ్ళమూడి పోస్ట్, ఉంగుటూరు మండలము, పశ్చిమగోదావరి జిల్లా.

కమ్మ మాణిక్యాలరావు, **సెక్రటరీ,** సెల్: 91-73826 83267. ఇతర బాబా ప్రేమికులు- **సర్వశ్రీ** మలకలపల్లి నారాయుడు, మలకలపల్లి నాగేశ్వరరావు, వడ్లపూడి పెదనారాయణరావు, మద్దిపాటి గోపాలకృష్ణ, మద్దిపాటి బాబురావు, కర్లపూడి వెంకట్రాజు, మేడికొండ నరసింహామూర్తి, మలకలపల్లి లక్ష్మి, పారేపల్లి మెహర ప్రణామ్, పారేపల్లి పద్మరాజు, మద్దిపాటి సత్యవతి, పిచ్చుకల అన్నపూర్ణ, వడ్డపూడి పాప, పారేపల్లి సీతారత్నం, పారేపల్లి దుర్గమ్మ, మలకలపల్లి రాణి, మలకలపల్లి పులోజీ, మేడికొండ జయలక్ష్మి, కమ్మ రామచిలకమ్మ, కమ్మ మాణిక్యాలరావు, పారేపల్లి మెహెర్‌బాబా, తదితరులు.

# జీవిత సభ్యత్వం

## 2011 డిశంబరు -2012 జనవరి నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | జనవరి, 12 | కె.బి.యస్. మూర్తి, పుట్టపర్తి, అనంతపురం | రూ. 1000.00 |
| 2 | జనవరి, 12 | జి. పద్మనాభ రెడ్డి, ఆదోని, ప్రకాశం | రూ. 500.00 |
| 3. | జనవరి, 12 | జనార్ధనరావు, గజపతినగరం | రూ. 500.00 |
| | | **మొత్తం** | **రూ. 2000.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/-

5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మా అడ్రస్:
**ఎడిటర్, మెహెర్‌బాబా,**
**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32,**
**జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# ప్రభుస్తుతి

### ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట వున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకములలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు, ఎడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు, అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.